ప్రజాశక్తి

బుధవారం 30 నవంబర్ 2022 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఆటో పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎస్‌పి

ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించాలి

- అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి
- నాటుసారా తయారీని పూర్తిగా నిర్మూలించాలి
- కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-మార్కాపురం

సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ చెప్పారు. ఇందు కోసం అసాంఘిక కార్యకలాపాలను విడనాడేలా పరివర్తన పేరుతో ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. నాటుసారా తయారీ విడనాడిన వారికి మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు పశువులు, ఆటోలను అందజేయడానికి మంగళవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో 'పరివర్తన-2.0'లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 97 గ్రామాల్లో నాటుసారా తయారుచేస్తున్నారని అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని సారా రహితంగా మార్చాలన్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడంతో ప్రస్తుతం ▶ 2లో

సాఫ్ట్‌బేర్!

- ఆర్థిక మాంద్యంపై సాఫ్ట్‌వేర్ విద్యార్థుల్లో కలవరం
- ఉద్యోగాలు పీకేస్తున్న సంస్థలు..
- ఆందోళనలో ఉద్యోగులు
- ఉన్నతవిద్యకు అమెరికా వెళ్లే వారిపైనా తాజా పరిణామాల ప్రభావం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అమెజాన్ 10 వేల మందినీ.. గూగుల్ 10 వేలు.. మెటా 11 వేలు.. క్రెడిట్ సూయిజ్ 9 వేల మందినీ.. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కంపెనీలు ఇటీవల ఉద్యోగులను తొలగించాయి. ఇవన్నీ ఇప్పుడు మీడియాలోనూ, సోషల్‌మీడియాలోనూ వైరల్‌గా మారాయి. టీవీ చానళ్లలోనూ ఇదొక పెద్ద న్యూస్‌గా మారింది. అమెరికా ఆర్థికవేత్తలతో పాటు పలువురు ప్రముఖులు ఆర్థిక మాం ద్యంపై ప్రకటనలు చేస్తున్నారు. రానున్న రోజుల్లో డబ్బుల అవసరం ఉందని, పొదుపు చేసుకోవాలని సూచిస్తున్నారు. టీవీలు, ఫోన్లు కూడా కొనొద్దని హెచ్చరికలు చేస్తున్నారు. ఇదంతా రానున్న కొద్ది నెలల్లోనే ప్రపంచాన్ని ఆర్థిక మాంద్యం చుట్టుముడుతుం దనే ప్రమాదంతో చేస్తున్న ప్రచారం. ముందు జాగ్రత్తగా చెబుతున్నారు.

ఏదేమైనా ఈ పరి ణామాలు దేశంలోనూ బాగా ప్రచారమయ్యాయి. ఈ ప్రచారం గ్రామాలకూ విస్తరించింది. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ రంగంపై ప్రభావం గురించి పలు రకాల విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు కలవరపడుతున్నారు. ముఖ్యంగా నాలుగేళ్ల ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని కంపెనీలకు ఎంపికయ్యే దశలో ఈ పరిణామాలు తమకు శాపంగా మారాయని విద్యా ర్థులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగా ఉద్యోగాలు వస్తాయా? లేదా? అనే ఆందో ళనకు గురవుతున్నారు. జిల్లాలో 18 ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. ప్రతి కాలేజీ లోనూ ఏటా 300 నుంచి 500 మందికిపైగా అన్ని బ్రాంచీల నుంచి ఇంజనీరింగ్ పూర్తిచేసుకొని బయటకు వస్తారు. అన్ని రకాల కోర్సులు పూర్తి చేసుకొని బయటకు వచ్చే విద్యార్థులు వేలాది మంది ఉంటారు. ఇంటర్ విద్యార్థులు ఎంతమంది ఉన్నారో అంత మంది ఇప్పుడు ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని ఏటా బయటకు వస్తారు. ఎక్కడ చదివినా జిల్లా విద్యార్థులుగానే ఉంటారు. జిల్లాలో సుమారు 40 వేల మందికిపైగా ఏటా ఇంజనీరింగ్ పూర్తి చేసుకొని ఉద్యోగాల కోసం అన్వేషిస్తుంటారు. కొందరు జిల్లాలోని ఇంజనీరింగ్ కాలేజీల్లోనే చదివితే.. బాగా ర్యాంకులు వచ్చిన కొందరు బయట కాలేజీల్లో చేరతారు. ఇంకొందరు చెన్నయ్ వంటి పట్టణాల్లో యూనివర్శిటీల్లోనూ చదువుతున్నారు. రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ ఇంజనీరింగు కోసం ఏటా వెచ్చిస్తున్నారు. ఇప్పుడు ▶ 3లో

నష్టాల 'కొండ'మూరు

- గతంలో అధికవర్షాలతో దెబ్బతిన్న మినుము
- బొబ్బర తెగులు, తామర పురుగుతో ప్రస్తుతం మిర్చికి తీవ్ర నష్టం..
- పంటను దున్నేస్తున్న గ్రామ రైతులు

మిర్చి పంటను దున్నేస్తున్న రైతులు

ప్రజాశక్తి-పంగులూరు

ఆ గ్రామమంతా వ్యవసాయంపైనే ఆధారపడింది. అక్కడ ప్రతి కుటుంబం వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతోంది. కానీ నమ్ముకున్న సాగు.. నట్టేట ముంచుతోంది. ఏ పంట వేసినా.. నష్టం తప్పకపోవడంతో అన్నదాతలు నష్టాలతో అల్లాడిపోతున్నారు. గతంలో వేసిన మినుము పంట అధిక వర్షాలతో దెబ్బతింది. ప్రస్తుతం మిర్చి పంట వేయగా.. మార్కెట్‌లో ధర బాగుండటంతో మంచి దిగుబడి వస్తే.. అప్పులన్నీ తీరుతాయని అన్నదాతలు భావించారు. కానీ బొబ్బర తెగులు, తామర పురుగు కారణంగా మిర్చి పంట కూడా దెబ్బతింది. దీంతో రైతులు పంటను ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు.

పంగులూరు మండలంలోని కొండమూరు పూర్తిగా వ్యవసాయ ఆధారిత గ్రామం. గ్రామ ప్రజలంతా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఈ గ్రామంలో ఖరీఫ్‌లో 700 ఎకరాల్లో మినుము పంటను సాగు చేశారు. అది కాయ, పిందె వచ్చి మరికొద్ది రోజుల్లో పంట చేతికి అందే సమయంలో అధిక వర్షాలు ఎడతెరిపి లేకుండా కురవడంతో పంట మొత్తం పూర్తిగా నాశనమైపోయింది. ఎకరాకు సుమారు రూ.45 వేల వరకు పెట్టుబడి పెట్టిన రైతాంగం, పైసా కూడా తిరిగి రాకపోవడంతో పొలాలు మొత్తం దున్నేశారు.

ఇక ఖరీఫ్‌లోనే సాగుచేసిన మిర్చి ఈ సంవత్సరం కొంత ఉపయోగపడుతుందని రైతులు ఆశపడ్డారు. ఈ గ్రామంలో 200 ఎకరాల్లో మిర్చి పైరును సాగు చేశారు. దీనిని పచ్చి కాయలు కోతకు ఉపయోగిస్తారు. ఇప్పుడు కాయలు కాచి, మొదటి కోత కోయబోయే సరికి, పైరుకు బొబ్బర తెగులు సోకింది. ఆకులు మొత్తం ముడుచుకుపోయి, పైరు ఎదుగుదల పూర్తిగా ఆగిపోయింది. ఇంతలోనే తామర పురుగు కూడా ఆశించడంతో.. పొలాలు మొత్తం రంగు మారిపోయి.. పూతరాలిపోయి.. చెట్లు ఎండిపోయే దశకు చేరుతున్నాయి. గత సంవత్సరం తామర పురుగు అనుభవాన్ని చవిచూసిన మిర్చి రైతాంగం ఇక ఈ తెగులుకు ఎన్ని మందులు వాడినా ఉపయోగం లేదని భావించి, మిర్చిపైరును తొలగించి, దాని స్థానంలో మొక్కజొన్న సాగు చేసుకునేందుకు మిర్చి పైరును ట్రాక్టర్ కట్టర్‌తో దున్నేస్తున్నారు. ఎకరాకు ▶ 3లో

ప్రభుత్వమే ఆదుకోవాలి

వరుస నష్టాలతో నష్టపోయి అప్పుల పాలవుతున్న రైతులను, ప్రభుత్వమే ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు రాయిని వినోద్ బాబు డిమాండ్ చేశారు. బొబ్బరు తెగులు, తామర పురుగుతో పూర్తిగా దెబ్బతిన్న మిర్చి పొలాలను రైతులతో కలిసి మంగళవారం పరిశీలించారు. రైతులు మళ్లీ వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

చెక్‌డ్యామ్‌ను పేల్చేశాడు..

- తన స్థలంలో నిర్మించారని ఓ వ్యక్తి నిర్వాకం
- రంగంలోకి దిగిన అధికార యంత్రాంగం
- డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ బృందాలతో తనిఖీలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు నిర్మించిన చెక్‌డ్యామ్ నిర్మాణాన్ని బ్లాస్టింగ్ ద్వారా ఓ వ్యక్తి పేల్చేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. ఈ ఘటన పెద్దదోర్నాల రెవెన్యూ ఇలాఖాలో నల్లవాగు సమీపంలో రెండు రోజుల క్రితం జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు జలవనరుల శాఖకు ఈ విషయంపై ఫిర్యాదు చేయడంతో వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం.. ఇక్కడి చెక్ డ్యామ్‌ను ఐదేళ్ల క్రితం నిర్మించారు. ఆ చెక్‌డ్యామ్ తన పొలంలో ఉన్నట్లు సదరు భూమి యజమానిగా భావిస్తున్న వ్యక్తి భావించాడు. చదును చేసేందుకు బ్లాస్టింగ్‌ను ఉపయోగించాడు. చెక్‌డ్యామ్‌ను ఆనవాళ్లు లేకుండా చేశాడు. అజ్ఞాతవ్యక్తి ఇచ్చిన సమాచారం మేరకు జలవనరుల శాఖ డిఇ బత్తుల పోలు రాజు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో జలవనరుల శాఖతో పాటు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికార యంత్రాంగం రంగం లోకి దిగింది. మంగళవారం నాడు చెక్‌డ్యామ్ ప్రదేశాన్ని అధికారులు పరిశీలిం చారు. పేలని జిలెటిన్ స్టిక్స్ మరెక్కడైనా ఉన్నాయేమోనని.. ముందు జాగ్రత్తగా పోలీసులు బాంబుస్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు చేపట్టారు. చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టిన భూమి ప్రభుత్వానికి చెందినదా లేదా అనే దానిపై సర్వేయర్ల బృందం విచారిస్తోంది. ఎవరు పేల్చారనే విషయం విచారణలో తేలాల్సి ఉంది.

ప్రతి ఒక్కరూ గౌరవంగా జీవించాలి

(మొదటిపేజీ తరువాయి)

93 గ్రామాలు సారా రహితంగా పరివర్తన చెందాయన్నారు. నాటుసారా వల్ల వ్యక్తిగతంగా తయారీదారులకు చట్టపరంగా పడే శిక్షలు, నాటుసారా తాగడం వల్ల సమాజంపై పడే ప్రభావం గురించి పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో అర్ధవీడు, బేస్తవారిపేట, సిఎస్ పురం, పెద్దదోర్నాల, గిద్దలూరు, కొమరోలు, మర్రిపూడి, మార్కాపురం, ముండ్లమూరు, పుల్లలచెరువు, రాచర్ల, తాళ్లూరు మండలాల్లోని 134 మంది నాటుసారా తయారీని విడనాడారని చెప్పారు. మిగిలిన గ్రామాల్లో కూడా త్వరలోనే పరివర్తన తీసుకొస్తామని ప్రకటించారు. నాటుసారా తయారీని నిర్మూలించడంతో పాటు గతంలో సారా తయారుచేసిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గం కూడా ప్రభుత్వం చూపుతుందన్నారు. ఇందులో భాగంగా అర్హతను బట్టి అలాంటి వారికి సహాయం చేయడంతో పాటు సంక్షేమ పథకాల లబ్ధిని కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీరికి అవసరమైన ఆధార్, రేషన్‌కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్‌కార్డు మంజూరు, ఉద్యోగ కల్పనకు (ఎంప్లాయిమెంట్) రిజిస్ట్రేషన్ ఈ సందర్భంగా చేస్తున్నట్లు వివరించారు.

సమాజంలో ఆదర్శంగా నిలవాలి: ఎస్‌పి

సమాజంలో ఆదర్శంగా జీవనం సాగించేందుకు నాటుసారా తయారీదారులను గుర్తించి. ఇతర రంగాల్లో ఉపాధి మార్గాలు చూపడం జరుగుతోందని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ చెప్పారు. మార్కాపురం డివిజన్‌లో నాటుసారా ఒకప్పుడు ఎక్కువగా ఉండేదన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. నాటుసారా తయారీ దారులకు కొత్త జీవితాన్ని ఇస్తున్నామన్నారు. స్వశక్తితో జీవనం సాగించేలా ప్రభుత్వం సహాయపడుతోందన్నారు. నాటుసారా తయారీని పూర్తి స్థాయిలో విడనాడాలని కోరారు.

పోలీస్, ఎక్సైజ్, ఇతర సంక్షేమ శాఖలు సమిష్టిగా సమన్వయంతో చర్యలు చేపట్టి.. సారా తయారీదారులు అసాంఘిక కార్యకలాపాలు వీడేలా చూడటం గొప్ప విషయమని మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ పేర్కొన్నారు. అనంతరం నాటుసారా తయారీ మానుకొని పరివర్తన చెందిన 127 మందికి జీవనోపాధి నిమిత్తం గొర్రెలు, మేకలు, బర్రెలు, ఆటోలతో పాటు వివిధ రకాల రుణాల కోసం రూ.1.8 కోట్ల బ్యాంకు చెక్కులను కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్‌పి మల్లిక గర్గ్ అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి బాబూరావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జగన్నాథరావు, డ్వామా పిడి శీనారెడ్డి, జిల్లా నైపున్యాభివృద్ధి అధికారి లోకనాథం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, ఎల్‌డిఎం యుగంధర్ పాల్గొన్నారు.

మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచాలి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

కూరగాయల మార్కెట్‌ను పరిశుభ్రంగా ఉంచాలని నగం పాలక సంస్థ పారిశుధ్య విభాగం అధికారులను కమి షనర్ ఎం వెంకటేశ్వరరావు ఆదేశించారు. కొత్త కూరగా యాల మార్కెట్ పరిసర ప్రాంతాల్లో మంగళ వారం ఆయన పర్యటించారు. పారిశుధ్య నిర్వ హణ పనుల ను పరిశీలించారు. మార్కెట్ దగ్గరలోని చెత్త తరలింపు కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ నుంచి చెత్త తొలగించాలని సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జీ, శానిటరి మేస్త్రీలు ఉన్నారు.

వలేటివారి పాలెంలో....

ఒంగోలు మండలం వలేటివారిపాలెం గ్రామంలో జగనన్న స్వచ్ఛ సంకల్పం గ్రామసభ మంగళవారం మండల ప్రత్యేకాధికారి, ఒంగోలు కార్పొరేషన్ కమిషనర్ ఎం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో పారిశు ధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈసందర్భంగా అక్కడ జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలను కోరారు. గ్రామస్తుల చేత స్వచ్ఛ సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపియుపి స్కూల్‌లో మధ్యాహ్న బోజనం నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన బోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు.

IN THE COURT OF THE CHAIRMAN, MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM V[TH] ADDL. DISTRICT JUDGE, AT : MIRYALGUDA

M.V. O.P. No. : 80 of 2022

ఎస్. హైమావతి & ఇతరులు
... **పిటిషనర్లు**

మరియు

బి. హరికృష్ణ & ఇతరులు
... **రెస్పాండెంట్లు**

నోటీసు

టు,
సుదన్‌గుంట్ల నాగేశ్వరరావు,
తండ్రి. వెంకట సుబ్బయ్య, వయసు: మేజర్
ఓసిసి : డ్రైవర్ ఆఫ్ లారీ నెం. ఎపి-39-టిసి-4216,
ఆర్/ఓ. హెచ్ నెం. 1-76/1/1, కమ్మపాలెం,
ఒంగోలు గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా, ఆంధ్ర ప్రదేశ్-523001.
.... **రెస్పాండెంటు నెం.2**

ఇందుమూలముగ పై రెస్పాండెంటు నెం.2 అయిన సుదన్‌గుంట్ల నాగేశ్వరరావు గారు పై పిటిషనర్ల యెక్క తల్లి తిప్పన కలమ్మ గారికి మీ యొక్క అశోక్ లీలాండ్ వ్యాను ఎపి 39 టిసి 4216 వాహనం టక్కరు ఇవ్వగా మరణించిన కారణంచేత నష్టపరిహారం కొరకు మీ పై మరియు ఇతరుల ఇద్దరిపై కోర్టు వారి ఎదుట దావా వేసియున్నారు. అట్టి దావా యందు మీకు నోటీసు ముట్టని కారణంగా ఈ ప్రకటనను నోటీసుగా భావించి పై కోర్టు వారి ఎదుట దీ. 21.12.2022 ఉదయం 10.30 ని॥లకు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల మీరు స్వయంగా గాని లేదా వకీలుగారి ద్వారాగాని హాజరై తెలుపుకొనగలరు. లేని పక్షంలో కోర్టు వారు మీకు పరోక్షముగా తీర్మాణిచేదరు.

కోర్టు వారి అనుమతితో.

మిర్యాలగూడ,
తేది 29.11.2022

ఇట్లు
కె. శ్రీనివాస్ రెడ్డి B. Com., B.L.
వకీలు
యంఐజి-52, ఎ.పి.హెచ్.బి. కాలని,
మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా. తెలంగాణ.
సెల్ : 9849482677

బహిరంగ వేలం ప్రకటన

పిచికల గుడిపాడు గ్రామపంచాయతీ

బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం,పిచికలగుడిపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం 223 లోగల య 25.58 సెంట్ల చెరువులో చేప పిల్లలు వేసి పెంచి పట్టుకొనుటకు హక్కును 2022-2023 మరియు 2023-2024 రెండు సంవత్సరములకు (1432 మరియు 1433 ఫసలి) అనగా 01-07-2022 నుండి 30-06-2024 వరకు శ్రీయుత డివిజనల్ పంచాయతీ అధికారి చీరాల డివిజన్, బాపట్ల జిల్లా వారి ఉత్తర్వులు ఆర్‌ఓసి నెంబర్ 10/2022 తేదీ : 25-11-2022 ప్రకారం తేదీ 5-12-2022 మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడును. పాటదారులు అడ్వాన్స్ గా రు 30,000/- చెల్లించి పాటలో పాల్గొనవలెను. పాట పాడిన వారు పాట మొత్తంలో సగం నగదును పాట పాడిన అదే రోజు సాయంత్రం ఐదు గంటలలోపు చెల్లించవలెను . వివరములకు ఆఫీసు పని చేయు వేళల యందు గ్రామపంచాయతీ కార్యాలయంలో సంప్రదించవలెను. పాట వాయిదా వేయుటకు గ్రామపంచాయతీ వారికి అధికారము కలదు.

శ్రీమతి తాడి ఆదిలక్ష్మికృష్ణమూర్తి సర్పంచ్
గ్రామపంచాయతీ, పిచికలగుడిపాడు
సెల్‌నెం: **9948795372**

ఎ. అజయ్ బాబు,కార్యదర్శి
గ్రామపంచాయతీ, పిచికలగుడిపాడు
సెల్ నెం :**8184899690**

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :BAPATLA

S.O.P. No.160/2022

1.Mohammad Irstad Sultana,
W/o Late Rafi Mohammad,
Muslim,HouseWife,R/o Chandole Village.,
Pittalavari palem Mandal,Bapatla District.
2.Rushda Akther Mohammad,S/o Late Rafi Mohammad,
3.Rukhaiyah Akhter Mohammad,s/o Late Rafi Mohammad,Petitioners 2 and 3 are being minors rep.by guardian mother Mohammad Irshad Sultana W/o Late Rafi Mohammad ,aged about 26 years, Muslim, HouseWife, R/o Chandole Village pittalavari Palen Mandalam, Bapatla District. ....Petitioners

Vs

1.Jabeer Mohammad, s/o Mahaboob Subhani,aged about 35 years,Muslim, Teacher,R/o chandolu Village,
Pi ttalavari palem Mandal ,Bapatla
2.Head Post Master, CPC-PLI Section, Head post Office,Bapatla
...... Respondents

ఈ నెంబరులో ఒకటవ పిటీషనరు తాలూకు భర్త గారు,మరియు రెండవ ,మూడవ పిటిషనర్లు తాలూకు తండ్రి గారు అయిన రఫీ మొహమ్మద్ గారి తాలూకు పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ బేరింగ్ నెంబర్ : APS 1387833-L పాలసీ అమౌంట్ రూ 5,00,000 లుకు వారసత్వపు సర్టిఫికేట్ కొరకు ఈ పిటిషన్ దాఖలు చేసి ఉన్నారు. వాయిదా 21-12-2022 అయి యున్నది. ఎవరికైనా అభ్యంతరములు యున్న యెడల ఆ రోజు ఉదయం 10-30 గంటలకు శ్రీ కోర్టు వారు ఎదుట స్వయముగా గాని,లేదా ప్లీడరు గారి ద్వారా హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.లేని యెడల పిటిషనర్సు కోరిన విధముగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు పాస్ చేయుదురు.

వాయిదా తేదీ : 21-12-2022

ఇట్లు
పి.రఘురాం
ఊస కృష్ణ
అద్వకేట్స్,బాపట్ల

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA NO: 1079/2019
OS NO: 167/2019

Betweet
కట్టా హనుమంతరావు ....పిటిషనర్/వాది

మరియు

భీమినేని వరలక్ష్మి మరియు వగైరాలు
..... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To
భీమినేని సుప్రజ (R2) w/o Late శ్రీనివాసరావు
R/o.ఈదుమూడి గ్రామము, నాగులుప్పలపాడు మండలం, ప్రకాశం జిల్లా

పై నంబరు పిటీషనులో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా పంపిన నోటీసులు తీసుకొననందున కోర్టు వారు మీకు నోటీసు జారీచేయి నిమిత్తం తేది 09-12-2022 న వాయిదా వేసి సదురు వాయిదాను ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున మీరు ఆరోజున ఉదయం 10.30 ని.లకు పై తెలిపిన కోర్టులో మీరు స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మికు గల ఆక్షేపణలు తెలియపరచుకొనగలరు. లేని యెడల మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడ మైనది

వాయిదా తేది : 09-12-2012 ఇట్లు
గుడిపూడి సురేంద్ర
పిటిషనరు తరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా

ఒంగోలు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.130/2022

State Bank of India chimakurty ....వాది

వర్సెస్

మల్లంపాటి వెంకటరమణ విజయభాస్కర్... ప్రతివాది

To
మల్లంపాటి వెంకట రమణ విజయభాస్కర్,
S/o అంజిరెడ్డి, R/o.D. No.8-18,
శారదానగర్, జాండ్రపేట, చీరాల మండలం,
అను వారికి

దావా పరిహారములు రాబట్టు కొను నిమిత్తం. వాది పై నంబరున మీపై దావా దాఖలు చేయగా మీకు దావా నోటీస్ నిమిత్తం తే. 23-12-2022 ది. ఉదయం 10.30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గానీ లేదా వకిలు ద్వారా గాని హాజరై పై కోర్టు వారి ఎదుట మీ ఆక్షేపణలు తెలుపుకోనని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

ఒంగోలు
తేది : 29-11-2022

ముదివర్తి రాఘవరావు.
పెల్లూరి వసుందర
న్యాయవాదులు,
సీతారామపురం,ఒంగోలు
AP442/1979AP

దావా సమను

ఒంగోలు మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.NO : 778/19

యం.ఆంజనేయులు ...వాది

వర్సెస్

కె.రామాంజనేయులు ....ప్రతివాది

To
కందిమళ్ల రామాంజనేయులు
తండ్రి నారాయణస్వామి, డోర్ నెంబర్
34-62-102, 1వ లైన్, సుజాతనగర్
తాలూకా పోలీస్ స్టేషన్ దగ్గర, ఒంగోలు

వాది నీపై ప్రోనోటు బాకీని రాబట్టు కొనుటకు పై దావా చేయగా మీ నోటిసు నిమిత్తం తేదీ : 07-12-2022 కి వాయిదా వేసినారు కావున వాయిదా రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకి పై కోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయవలసినది లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
M.అజయ్ బాబు
G.రామమూర్తి
వాది తరపు న్యాయవాదులు
ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUDGE FAMILY COURT. MEDCHAL, MALKAJGIRI DISTRICT. AT KUKATPALLY.

Fc.Op. No:505. Of 2019.

Between:
Singajogi Janame Jayudu ... Petitioner.
And
Smt.. Battu@Singajogi Rani..Respondent.
To,
Smt. Battu@Singajogi Rani,
W/O Singajogi Janame Jayudu.
D/O Battu Peddanna, aged: 31years,
Occ: Pvt Nurse, Permanant R/O
Sunkesula Village, Peddaraveedu
Mandal, Prakasam District ..Respondent.

Take Notice that the petitioner filed the above case in fc.op No:505. Of 2019, for Resitution of Conjugal Rights On the file in the Court of the Hon'ble ///ADDITIONAL JUDGE FAMILY COURT, MEDCHAL, MALKAJGIRI DISTRICT AT KUKATPALLY. against you the said case stands posted to 22-12-2022 for your appearance. make it Convenient to appear either in person or through duly instructed agent on the said date at 10.30 am, before the Hon'ble Court. as otherwise the Hon'ble Court will proceed with the matter in your absence.

// BY ORDER OF THE COURT //
Place: Kukatpally.
Date: 11-2022.

K.SATYANARAYANA REDDY.
B. Com.LLB. Advocate.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT :BAPATLA

I.P. No.16/2022

Maddela Ravi Kumar ...... **Petitioner**
Vs
SK.Kalesha And Others .....**Respondents**

Between
To,
(R1) Shaik Kalasha Vali, S/o Mastan Vali Bulle, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R2) Pasupulati Srinivasa Rao S/o Poornachandra Rao, R/o Poondla, Bapatla,Mandal, Bapatla District.
(R3) Shaik Baji S/o Shaik Buda R/o Poondla, Bapatla Mandal, BapatlaDistrict.
(R4) Shaik Sattar S/o Mastan Vali Bulle R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R5) Rudra Pothu Raju S/o Ramachandra Rao, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R6) Veeravalli Ankamma Chowdary S/o Sri hari Rao, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R7) Addipudi Narayana S/o Mutham, R/o Poondla, Bapatla Mandal, BapatlaDistrict.
(R8) Kathika Ramachandra Rao S/o Rajaiah, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R9) Atmakuri Venkateswarlu, S/o Venkata Rao, R/o Poondla, Bapatla Mandal,Bapatla District.
(R10) Challa Srikanth, S/o Siva Kotiratnam, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R11) Somana Srinivasa Rao, S/o Venkateswralu, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R12) Kallapudi Samson, S/o Devadasu, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R13) Maddena Sridhar, S/o Nageswara Rao, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R14) Kavuri Pramchand, S/o not know R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R15) Annam Chandra Shakar Rao, S/o Samba Murthy, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R16) Somana Venu Gopal, S/o Nageswara Rao R/o Poondla, Bapatla Mandal,Bapatla District.
(R17) Kondapaturi Lakshmi Narayana, S/o Punaiah, Hindu, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R18) Challa Radha,. S/o not know R/o Poondla, Bapatla Mandal, BapatlaDistrict.
(R19) Boina Lakshmi Narayana, S/o Nagaiah, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R20) Dasari Gangadhar Rao, S/o Krishna Murty ,R/o Gopapuram, Bapatla Mandal, Ba patla District.
(R21) Tulabandala Veeraiah, S/o Hanumantha Rao, R/o Poondla, Bapatla Mandal,Bapatla District.
(R22) Appasani Sita Ramaiah, S/o Sankara Rao, R/o Poondla, Bapatla Mandal,Bapatla District.
(R23) Boina Nagamalaswara Rao, S/o Musalaiah, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R24) Kalluri Mallaiah, S/o Venkatapaiah, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R25) Dasari Sundara Rao,S/o Yalamanda Ro/o Gopapuram , Bapatla mandal, Bapatla District .
(R 26) Putla Asirvadam,S/o kotaiah,R/o Gopapuram ,Bapatla Mandal, Bapatla District.
(R27) Appasani Mahendranath, S/o Satyanarayana, R/o Poondla, Bapatla Mandal,Bapatla District.
(R28) Kaluri Subba Rao, S/o Bhujanga Rao, R/o Poondla, Bapatla Mandal, Bapatla District.
(R29) Maddela Ramesh Babu, S/o Sambasiva Rao, R/o Poondla, Bapatla Mandal,Bapatla District.
(R30) Rudra Sri Hari Rao, S/o Ramachandra Rao, R/o Poondla, Bapatla Mandal,Bapatla District.

ఈ నెంబరులో పిటిషనరు అయిన మద్దెల రవికుమార్ గారు S/o మద్దెల.చెంచు రామారావు రెస్పాండెంట్స్ అందరి దగ్గర అప్పులు తీసుకొని యున్నారు.ఆ అప్పులు తీర్చలేక కోర్టులో డేటార్ ఐ.పి.(అనగా దివాలా పిటిషన్) దాఖలు చేసుకొనియున్నారు.వాయిదా ది.26/12/2022 నకు యున్నది.ఇంకా ఎవరైనా రవి కుమార్ కు అప్పులు ఇచ్చియున్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10 -30 గంటలకు స్వయముగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పిటిషనరు కోరిన విధముగా తీర్మానించబడును.

వాయిదా తేదీ 26/12/2022

ఇట్లు
పిటిషనరు తరపు అద్వకేట్స్
పులిపాక రఘురాం
మేక శ్యామల దేవి
ఊస కృష్ణ
బాపట్ల

స్వాధీనం చేసుకున్న సామగ్రితో పోలీసు సిబ్బంది

మార్పు రాకుంటే పీడీ యాక్ట్: సిఐ

ప్రజాశక్తి-చీరాల

నాటు సారా తయారీనే జీవనాధారంగా జీవించే కుటుంబాలకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ జీవనాధారంగా పలు దుకాణాలును ఏర్పాటు చేస్తుందని, అయినప్పటికీ వారిలో మార్పు రాకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని రెండో పట్టణ సీఐ సోమశేఖర్ అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు డీఎస్పీ పి శ్రీకాంత్ పర్యవేక్షణలో మంగళవారం తెల్లవారుజామున పట్టణంలోని ఆదినారాయణ పురం, రామనగర్‌లో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. రెండు ప్రాంతాల్లో ఇళ్ల మధ్యన స్థలాల్లో పూడ్చిపెట్టిన 400 లీటర్ల బెల్లంఊట డబ్బాలను గుర్తించి వాటిని బయటకు తీసి ధ్వసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సురేష్, చంద్రావతి, అహ్మద్‌నీ, సాల్మన్ రాజు, జనార్ధన్, అనిత, సురేష్, చీరాల సబ్ డివిజన్ పరిధిలో పోలీసు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

కారు ప్రమాదానికి కారణం..

పోలీసుల అత్యుత్సాహమే..

మహిళ మృతికి పోలీసులే కారణమని క్షతగాత్రుడి ఫిర్యాదు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం, కనుమళ్ల వద్ద ఆదివారం రాత్రి జరిగిన కారు ప్రమాదానికి కారణం కందుకూరు పోలీసులేనని గాయపడిన వ్యక్తి మంగళవారం శింగరాయకొండ పోలీసులకు చెప్పారు. నెల్లూరు జిల్లా కందుకూరుకు చెందిన పల్లా మహేష్, ఎం వర్షిని ఆదివారం రాత్రి కారులో కందుకూరు నుంచి వచ్చి కందుకూరు-శింగరాయకొండ మధ్యలో పలుకూరు అడ్డరోడ్డు వద్ద కారులో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఆ సమయంలో కందుకూరు రూరల్ ఎస్ఐ తన సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. వీరిద్దరినీ విచారించారు. వీరిద్దరూ భార్యాభర్తలు కాదని ఆయన తెలుసుకున్నారు. ఇద్దరినీ పోలీసు కోణంలో విచారించారు. పల్లా మహేష్ కందుకూరులో ఒక పలుకుబడి కలిగిన వ్యక్తి కావడంతో తాను మరో మహిళతో ఉన్న విషయంపై పోలీసు కేసు అయితే ఇబ్బందని భావించాడు. పోలీసులను పూర్తి స్థాయిలో బతిమిలాడుకున్నాడు. పోలీసులు ఎంతకీ వినలేదు. అప్పటికే కారు డోర్లు తీసిఉన్నాయి. పోలీసులు కారు తాళాలు తీసుకునేందుకు ప్రయత్నం చేయడంతో మహేష్ పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు కారును వేగంగా పోనిచ్చాడు. పోలీసులు కారును వెంబడించారు. పోలీసులు వెంబడిస్తున్న కారణంగా వేగంగా వెళ్లడంతో కారు పలుకూరు అడ్డరోడ్డు-కనుమల్ల మధ్యలో ఓ మోటార్ బైక్‌ను, ఓ బస్సును ఢీకొట్టబోయి.. అది తప్పించుకొని వచ్చి, చెట్టును ఢీకొట్టాడు. దీంతో కారులోని మహిళ మృతి చెందింది. మహేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఒంగోలులోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహేష్ తన కారు ప్రమాదానికి, మహిళ మృతికి కందుకూరు పోలీసుల అత్యుత్సాహమే కారణమని శింగరాయకొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శింగరాయకొండ పోలీసులు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వడంతో.. అటు నెల్లూరు జిల్లా, ఇటు ప్రకాశం జిల్లా పోలీసులు మహేష్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి వెళ్లి రాజీ ప్రయత్నాలు మొదలుపెట్టారు. అకారణంగా ఒక మహిళ ప్రాణాలు పోయాయని, దానికి కారణమైన పోలీసులను శిక్షించాలని మహేష్ కోరారు.

గాయపడ్డ వ్యక్తి, మృతి చెందిన మహిళ (ఫైల్)

రెండు బైక్‌లు ఢీకొని యువకుడు మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

రెండు బైక్ లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మార్టూరు శివారులోని నాగరాజుపల్లి రోడ్డులో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. బల్లికురవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తున్న భారతి పర్చూరులోని డిప్యూటీ డీఈఓ కార్యాలయానికి స్కూల్ పని నిమిత్తం బల్లికురవ మండలంలోని ఎంవి ఫౌండేషన్‌లో పనిచేసే జొన్నలగడ్డ ఆజాద్ బైక్‌పై మార్టూరు వెళుతున్నారు. అదే సమయంలో మండల పరిధిలోని నాగరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు జడా శివ(31) మార్టూరులో పనులు ముగించుకొని తన స్వగ్రామానికి బైక్‌పై వెళుతున్నాడు. ఈ క్రమంలో వీరు ప్రయాణిస్తున్న రెండు బైక్‌లు మార్టూరు ఎంఎల్ ఏపీ కంపెనీ సమీపంలో ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జడా శివ, భారతి, ఆజాద్‌లు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే జడ శివ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆజాద్‌ను గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు. బల్లికురవ హెచ్‌ఎం భారతిని ఆమె బంధువులు మెరుగైన వైద్యం కోసం చీరాల ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతి చెందిన జడ శివ

తీవ్రంగా గాయపడిన హెచ్‌ఎం భారతి

రహదారి అభివృద్ధికి సర్వే కొలతలు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండల కేంద్రం భట్టిప్రోలు ప్రధాన రహదారి ఇరుకుగా మారడంతో దానిని విస్తరించేందుకు అధికారులు సర్వే చేపట్టారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున ఆదేశానుసారం భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్ నుంచి చావలిసెంటర్, అద్దేపల్లి మసీదు వరకు మరియు చావలి సెంటర్ నుంచి రథం సెంటర్ మీదుగా రైల్వే గేటు వరకు రహదారిని విస్తరించి అభివృద్ధి చెయ్యాల్సి ఉందని సర్వేయర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. సుమారు 15 వేల మందికి పైగా జనాభా కలిగిన భట్టిప్రోలు క్రీస్తు పూర్వం నుంచి ఈ ప్రధాన రహదారి ఇరుకుగానే ఉండిపోయింది. పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ దృష్ట్యా ఎదురుగా వస్తున్న వాహనాలు తప్పుకునే మార్గం లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వాలు కూడా విస్తరణకు పలుమార్లు సర్వే నిర్వహించినా కార్యరూపం దాల్చలేదు. ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపార సామాజికవర్గం రాజకీయంగా అడ్డుకోవడంతో ఆనాడు పనులు ప్రారంభించలేదు. కాగా మరోమారు మంత్రి నాగార్జున చొరవతో చేపట్టిన సర్వే ద్వారా విస్తరణ ఏమేరకు కొనసాగుతుందో వేచిచూడాల్సి ఉంది.

రహదారి సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

1 నుంచి ఘంటసాల శతాబ్ది ఉత్సవాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

డిసెంబర్ ఒకటి నుంచి ఘంటసాల శతాబ్ది ఉత్సవాల కార్యక్రమాలు దశల వారీగా జరుగుతాయని ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక బాపట్ల ప్రాంతీయ శాఖ నాయకులు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని మంగళ వారం బాపట్ల పట్టణంలోని ఘంటసాల విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీనికి సంబంధించి మండల, ముఖ్య పట్టణాల్లో ఆహ్వాన సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. శతాబ్ది గాయకుడు ఘంటసాలకు భారతరత్న ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘటసాల సాంస్కృతిక కేంద్రాలు నెలకొల్పాలని కోరారు. ఘంటసాల స్మారక అవార్డును రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాలని అన్నారు. తెలుగు భాషాభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆలిండియా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ప్రసాంధ్రులు ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు, కోట వెంకటేశ్వరరెడ్డి, బండి కళ్ళు బాబురావు, షేక్ సుభాని, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘంటసాల జయంతి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలిండియా ఘంటసాల చైతన్య వేదిక నాయకులు

యువకుడికి పాము కాటు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పశువులకు మేత కోసం గడ్డి కోస్తున్న యువకుడు పాము కాటుకు గురైన ఘటన మండల పరిధిలోని నాగరాజుపల్లి గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన రణధీర్ నాగరాజుపల్లిలోని ఓ డెయిరీ ఫామ్‌లో పనిచేస్తున్నాడు. అక్కడి గేదెలకు అవసరమైన గడ్డిని చేలో కోస్తున్న క్రమంలో రణధీర్‌ను గడ్డిలో ఉన్న పాము కాటు వేసింది. బాధితుడి అరుపులు విన్న స్థానికులు రణధీర్‌ను వెంటనే మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

నష్టాల 'కొండ'మూరు

(మొదటిపేజీ తరువాయి)

30 వేల రూపాయలు కౌలుతో లక్షల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టిన రైతాంగం తీవ్ర ఆవేదన పంట తీసేయాల్సి వస్తోంది. మార్కెట్లో మిర్చి ధరలు ఆశాజనకంగా ఉన్నా.. తమ పంటలు పూర్తిగా పోవడం పట్ల రైతాంగం నిరాశగా పొలాల వైపు చూస్తున్నారు. అధిక వర్షాలకు మినుము పంటలు, బొబ్బర తెగులు, తామర పురుగుకు మిర్చి పంట పూర్తిగా నష్టపోవడంతో గ్రామం ఆర్థికంగా దెబ్బతిని పోయిందని రైతులు చెబుతున్నారు.

రూ.6 లక్షలు నష్టపోయా..
చెరుకూరి వేణు, మిర్చి రైతు

ఈ సంవత్సరం 25 ఎకరాల్లో మినుము పంట సాగు చేశా.. అది వర్షాలకు పూర్తిగా పోయింది. ఒక్క పైసా కూడా వెనక్కి తిరిగి రాలేదు. మినుము పంట వల్ల ఈ సంవత్సరం రూ.మూడు లక్షలు నష్టపోయా.. మిర్చి పంటను మూడు ఎకరాల్లో సాగు చేశా.. ఇప్పుడు బొబ్బరి తెగులు, తామర పురుగు రావటం వల్ల మూడు ఎకరాలు మిర్చి పనికి రాకుండా పోయింది. దీని వల్ల మరో రూ.మూడు లక్షలు నష్టం. ఈ సంవత్సరం వ్యవసాయం వల్ల ఇప్పటికీ రూ.6 లక్షల వరకు నష్టపోయా.. ఈ నష్టాన్ని ఎలా భర్తీ చేసుకోవాలో అర్థం కావడం లేదు.

రెండు పంటల్లోనూ నష్టమే..
చల్లపల్లి దేవిక, మిర్చి రైతు

ఎకరాకు రూ.30 వేల రూపాయలు చొప్పున ఏడు ఎకరాల పొలం కౌలుకు తీసుకొని, కౌలు ముందుగానే చెల్లించా.. మినుము మూడు ఎకరాల్లో, మిర్చి నాలుగు ఎకరాల్లో సాగు చేశా.. మినుము పోయింది. మిర్చి పోయింది. సుమారు ఐదున్నర లక్షలు రూపాయలు నష్టపోయా... బయట తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయి తప్ప, పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రావడం లేదు. ఇప్పుడు మళ్లీ మిర్చి తొలగించి, మొక్కజొన్న వేసుకోవాలని ప్రయత్నం చేస్తున్నాను. దానికి పెట్టుబడి లేదు.

వ్యవసాయం చేయాలంటే భయంగా ఉంది..
బండారు వెంకయ్య, రైతు

నేను ఈ సంవత్సరం రెండు ఎకరాల్లో మిర్చి, రెండు ఎకరాల్లో మినుము సాగు చేశా.. మినుము పంట చేతికి వస్తుందనే ఆశతో ఉన్నప్పుడు వర్షాలకు మొత్తం పోయింది. దాని వల్ల లక్ష రూపాయలు నష్టపోయాను. ఇప్పుడు మిర్చి కూడా పూర్తిగా పోయింది. దీనికి రెండు లక్షల రూపాయలు నష్టపోయా.. ఈ సంవత్సరం నష్టం మొత్తం రూ.మూడు లక్షలు.. ఇప్పుడు మళ్లీ మొక్కజొన్న సాగు చేయాలంటే పెట్టుబడి లేదు. వ్యవసాయం చేయాలంటే భయంగా ఉంది..

సాఫ్ట్'బేర్'.!

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక మాంద్యం పరిణామాలు ఎలా ఉండబోతున్నాయనేది తెలుసుకుంటున్న సాఫ్ట్‌వేర్ విద్యార్థులు మాత్రం కలవరపడుతున్నారు. మన భవిష్యత్ ఏమిటనే దానిపై తర్జనభర్జన పడుతున్నారు. ప్రముఖ సంస్థలే ఉద్యోగులను తీసేస్తుంటే కొత్తగా ఉద్యోగాలు వస్తాయా? లేదా? అనేది తలుచుకొని దిగాలు పడుతున్నారు. ఇంకా చదువు కొనసాగిస్తున్న విద్యార్థులపైనా ప్రభావం పడుతోంది. విద్యార్థుల్లో ఈ పరిణామాలు పెద్ద చర్చకు దారి తీస్తున్నాయి. ఇక అమెరికాకు ఉన్నత చదువుల కోసం విద్యార్థులు వెళుతుంటారు. జిల్లాలో ప్రతి గ్రామం నుంచి ఒకరిద్దరు మొదలు పదుల సంఖ్యలో విద్యార్థులు అమెరికా వెళుతున్న గ్రామాలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం జిఆర్‌ఏ వంటి ప్రవేశ పరీక్షలు రాస్తున్నారు. ఆన్‌లైన్‌లో పెట్టే వీటిపై త్వరలో నిషేధం పెట్టి ఆఫ్‌లైన్‌లో పెడతారని సమాచారం. ఇంజనీరింగ్ పూర్తి చేశాక ఎంఎస్ కోసం అమెరికా వెళ్లే విద్యార్థులు కూడా సందిగ్ధంలో పడుతున్నారు. ఎంఎస్ చేయాలంటే కనీసం రూ.40 లక్షలు కావాలి. బ్యాంకులు రుణాలు ఇస్తేనే అక్కడ సీటుకు అర్హత వస్తుంది. బ్యాంకు రుణం కోసం పెద్ద ఎత్తున ఆస్తిపాస్తులు తాకట్టు పెట్టాలి. ఇప్పటికే అక్కడ ఉన్నవారికే ఉద్యోగాలు పోతున్నాయనే బెంగ కూడా వెంటాడుతోంది. ఇంత ఖర్చు పెట్టి అక్కడ నిరుద్యోగులుగా తిరగాల్సి వస్తే పరిస్థితులను ఊహించుకుంటేనే భయమేస్తుందని విద్యార్థుల్లో చర్చ సాగుతోంది. ఏదేమైనా ఆర్థిక మాంద్యం ఎవరి సృష్టి అనేదీ ఆలోచించాలి. పెట్టుబడిదారుల సృష్టిగానే దీన్ని ఆర్థికవేత్తలు విశ్లేషిస్తుంటారు. సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైతే జరిగే అనర్థమే ఇది. వాస్తవానికి ప్రజల కొనుగోలు శక్తి పెరగాలి. ఉద్యోగాలు పోతే ఇంకా కొనుగోలు శక్తి తగ్గి మాంద్యం పెరుగుతుంది. పెద్దపెద్ద కంపెనీలు తాము తీసుకున్న రుణాలను బ్యాంకులకు ఎగ్గొట్టేందుకు ఇలాంటి ఆర్థిక మాంద్యాలను తెరపైకి తేవడం చూస్తూనే ఉన్నాం. ఈ పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవడమే మార్గం.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-దరిశి

దరిశికి చెందిన సందు శ్రీనివాసరావు(35) గుంటూరు లోని వెంకటప్పయ్యకాలనీ శివారు ప్రాంతంలో నివాసం ఉంటూ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. దరిశికి చెందిన సందు శ్రీనివాసరావు ఓ ప్రముఖ ఛానల్‌లో కెమెరామెన్‌గా పనిచేస్తూ గుంటూరులో నివాసం ఉంటున్నారు. అయితే సోమవారం గుంటూరు శివారులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న దరిశిలోని మృతుని బంధువులు, పాత్రికేయులు విషాదంలో మునిగిపోయారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

శ్రీనివాసరావు (ఫైల్)

ఆటోను ఢీకొన్న కారు

ప్రజాశక్తి-పర్చూరు: పర్చూరు-నూతలపాడు రహదారిలో రోడ్డు ప్రమాదం జరిగింది. నూతలపాడు నుంచి పర్చూరు వస్తున్న ఆటోను ఎదురుగా వెళుతున్న కారు బలంగా ఢీకొట్టింది. దీంతో ఆటో రోడ్డు పక్కన బోల్తా పడింది. ఆటోలో ఉన్న ఓరుగంటి సింగయ్య, భార్య సుబ్బాయమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ఉన్న నలుగురికి కూడా స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను పర్చూరులోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పథకాలతో ఆర్థికంగా బలోపేతం: మోపిదేవి

ప్రజాశక్తి-నగరం

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల ప్రజలందరూ ఆర్థికంగా బలోపేతమవుతున్నారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ అన్నారు. పార్టీలు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, అందుకే సంతోషంగా ఈ గ్రామంలో 50 మంది వైసీపీలో చేరారని పేర్కొన్నారు. మంగళవారం నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలతో మాట్లాడారు. నాడు నేడు పథకం ద్వారా కట్టవ గ్రామంలోని ఉర్దూ పాఠశాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా కట్టవ గ్రామానికి 97 లక్షల

కట్టవ గ్రామంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మోపిదేవి వెంకటరమణ రావు

రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. అమరావతిని రాజధానిగా పెట్టి రియల్ ఎస్టేట్ హబ్బుగా చంద్రబాబు మార్చుకున్నారని ఆరోపించారు. దానికి వ్యతిరేకంగా మూడు రాజధానుల నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనేది ముఖ్యమంత్రి అభిప్రాయమని పేర్కొన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజలందరూ అండగా ఉండాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య, జెడ్పీటీసీ మాన్యం నాగమణి, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమటా బాలాజీ సర్పంచ్ షాహనసుల్తానా, ఎంఆర్ఒ ఎం శ్రీనివాసరావు, ఎంపిడిఒ రాధారమణ, ఎ రమణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సాయమందిస్తున్న ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ సభ్యులు

చిన్నారికి 'ఫ్రెండ్స్' సాయం

ప్రజాశక్తి-కర్లపాలెం

కర్లపాలెం మండలం పెరలి పంచాయతీ బక్కవారిపాలెంలో కాగిత ఆంద్రేయ కుమార్తె గుండె వ్యాధి జబ్బుతో బాధపడుతూ వైద్యం చేయించుకోవడానికి కూడా ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చిన్నారి బంధువులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఇటువంటి అనారోగ్యంతో ఉన్న చిన్నారులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైద్యం అందించడంతో పాటు, ఆర్థిక సహకారం అందించాలని అధ్యక్షులు బండ్రెడ్డి గోపి కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, జంగం దాసు, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు కత్తి రాజు, కొటికలపూడి జయరాం, బక్కా దీపక్, యాశం రాజ రమేష్, ఎన్ కిషోర్, నరాలశెట్టి నాగరాజు, బోడపాటి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూమిలో ఒరిగి ఉన్న విద్యుత్ స్తంభం

ఒరిగిన విద్యుత్ స్తంభం
పట్టించుకోని అధికార యంత్రాంగం

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని వేలమూరిపాడు గ్రామంలోని విద్యుత్ మోటార్లకు వేసిన త్రీఫేస్ కరెంటు లైన్ స్తంభాలు ఒరిగి పూర్తిగా పడిపోయే దశకు చేరుకున్నాయి. అధికార యంత్రాంగానికి ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్యకు పరిష్కారం చూపడం లేదు. వందలాది మంది రైతులు పొలాలలో పని చేస్తూ ఉన్నారు. ఏ టైం అయినా గాలులకు పడిపోతే పంట నష్టంతో పాటు ప్రాణనష్టం కూడా జరగవచ్చు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఇది ఒక నిదర్శనం. ఇప్పటికైనా అధికారులు ముందుకు వచ్చి కరెంట్ స్తంభాలను సరిచేసి గ్రామస్తుల సమస్యకు పరిష్కారం చూపించాలని కోరారు.

నూతలపాడులో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

వృద్ధాశ్రమంలో పేదలకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు మండలంలోని నూతలపాడు ఆశ్రయ వృద్ధాశ్రమంలో మంగళవారం వివాహ దినోత్సవం జరిగింది. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పర్చూరు శాఖ మేనేజరు సిహెచ్ పృథ్వీ, గౌతమిల 5వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం తోపాటు, పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా పెద్దలు, ఆశ్రమ నిర్వాహకులు బి శ్రీనివాసరెడ్డి, విజయలక్ష్మి దంపతులు పృథ్వీ, గౌతమిలకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు.

గిట్టుబాటు ధర కోసం కృషి
బాపట్ల జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్

ప్రజాశక్తి-వేటపాలెం

రొయ్యలు, చేపలు ఉత్పత్తిదారులకు గిట్టుబాటు ధరలకు కృషి చేస్తున్నామని జిల్లా మత్స్యశాఖ జెడి పి సురేష్ అన్నారు. మంగళ వారం స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలోని మత్స్యశాఖ ఎడి కార్యాలయంలో చీరాల సబ్‌డివిజన్‌కు సంబంధించిన గ్రామ సహాయకులు, సాగర మిత్రలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. రివ్యూ సమావేశంలో ఆయన పాల్గొని సిబ్బంది పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించుకున్న ప్రగతి ఎంతవరకు వచ్చింది, రాని చోట ఏమిచేయాలి, ఎటువంటి ప్రణాళిక తయారుచేసుకొని ముందుకెళ్లాలి అనే అంశాలను సూచించారు. డొమెస్టిక్ మార్కెట్ మీద నాలుగు వేల షాపుల టార్గెట్‌లో బాపట్ల జిల్లాకి 276 మినీ ఫిష్ యూనిట్ల ఏర్పాటుకు కృషి జరుగుతోందని అన్నారు. పది లక్షల యూనిట్స్ 31, ఇరవై లక్షల యూనిట్స్ పది, యాభై లక్షల యూనిట్స్ మూడుకు టార్గెట్‌గా ఇచ్చారని వివరించారు. మున్సిపాలిటీ, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో అనకూలంగా ప్రదేశాల్లో లబ్ధిదారులకు ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. తద్వారా చేపలు, రొయ్యల మార్కెట్‌ను పెంచుకోనే విధంగా చర్యలు చేపడతామన్నారు. విద్యుత్ సబ్సిడీపై ఆక్వా జోన్ సమస్యలు ఉన్నాయన్నారు. రీసర్వే చేపట్టి గతంలో ఉన్న లోపాలను అధిగమించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 210 రూపాయల కంటే తక్కువకు డిమాండ్ చేస్తే టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి కృష్ణకిషోర్, కారంచేడు ఎఫ్‌డిఒ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

3 నుంచి గుంటూరులో వ్యవసాయ ప్రదర్శన

ప్రజాశక్తి-అద్దంకి

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ సంయుక్తంగా డిసెంబరు 3 నుంచి 5వ తేదీ వరకు అగ్రిటెక్ 2022 వ్యవసాయ ప్రదర్శనను లామ్ ఫామ్ గుంటూరులో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పంటలు, నూతన వంగడాలు, ఆధునిక వ్యవసాయ పరికరాలు డ్రోన్లు, మెట్ట వ్యవసాయంలో నూతన యాజమాన్య పద్ధతులు, పాడి, చేపలు, ఉద్యాన పంటలలో నూతన యాజమాన్య పద్ధతులపై, సూక్ష్మ నీటి వినియోగంపై రైతులతో శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమం జరుగుతున్నదని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ బాపట్ల జిల్లా కో-ఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ఆయన మండలంలోని కొటికలపూడి, విప్పర్ల వారి పాలెం కొంగపాడు, మణికేశ్వరం గ్రామాలను సందర్శించి అగ్రిటెక్ 2022 సదస్సులో పాల్గొనాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

ఆర్‌బికెల ద్వారా నాణ్యమైన విత్తనాలు
ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్, సుబ్బయ్య

ప్రజాశక్తి-పంగులూరు

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్, జి సుబ్బయ్య తెలిపారు. మంగళవారం పంగులూరులోని రైతు భరోసా కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఏపీ సీడ్స్ ద్వారా రైతులు అందించే విత్తనాలు అత్యంత విలువైనవని, మూల విత్తనాలను రైతులు అందిస్తున్నామని అన్నారు. రైతులు సాగు చేసి పండించిన తర్వాత మరల వారి దగ్గర నుంచి విత్తనాలు సేకరిస్తామని ఆయన చెప్పారు. కల్తీ లేని, నాణ్యమైన, విత్తనాల్ని తము సరఫరా చేస్తామని చెప్పారు. మొక్కజొన్నలో అడ్వెంట, నూజివీడు, పయనీర్, కావేరి, గంగా కావేరి, బెయిరు మొదలైన కంపెనీలకు చెందిన విత్తనాలను సరఫరా చేస్తున్నామని అన్నారు. ఇటీవల కాలంలో పంగులూరు మండలానికి పంపిన కొన్ని రకాల విత్తనాలు ఇక్కడ ఆర్బికే కేంద్రాల్లో అమ్ముడుపోక తిరిగి ఇచ్చేస్తున్నారని ఆర్బికే సిబ్బందిపై సుబ్బయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మండలానికి 39 క్వింటాళ్ల జీలుగలు పంపిస్తే, 15 క్వింటాళ్లు మాత్రమే అమ్మారని, మిగతావి తిరిగి పంపారని చెప్పారు. జనుములు 21 క్వింటాళ్లు పంపిస్తే, కేవలం 650 కేజీలు మాత్రమే అమ్మారని, పిల్లిపెసర 37 క్వింటాళ్లు పంపిస్తే, 17 క్వింటాలు మాత్రమే అమ్మారని చెప్పారు. 69 క్వింటాళ్ల మినుములు పంపిస్తే, మొత్తం అమ్మారని, శనగలు జై జై 12 రకం 75 క్వింటాళ్లు, కాక్ 2 రకం 65 క్వింటాళ్లు పంపామని చెప్పారు. వరి విత్తనాలను, పత్తి విత్తనాలను, ఈ మండలం అడగలేదని, అందుకే పంపలేదని అన్నారు. బాపట్ల జిల్లాలో అన్ని మండలాల్లో ఎక్కడా రిటర్న్ ఇవ్వలేదని, పంగులూరు మండలంలో మాత్రమే విత్తనాలు రిటర్న్ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామ వ్యవసాయ సహాయకులు రైతుల దగ్గరకు వెళ్లి, ప్రభుత్వ విత్తనాల గురించి, వాటి నాణ్యత గురించి, తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి కూడా పాల్గొన్నారు.

తీర ప్రాంతంలో యంత్రాలతో వ్యవసాయం

ప్రజాశక్తి-రేపల్లె: గత సంవత్సరం వరుస విపత్తుల కారణంగా వ్యవసాయం చేస్తున్న రైతులు ఆర్థికంగా కుంగటమే కాకుండా వ్యవసాయాన్ని భారంగా చేశారు. ప్రస్తుత సంవత్సరంలో 75 శాతం మంది రైతులు విత్తనం నుంచి కోత వరకు యంత్రాలతో చేస్తున్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ యంత్రాలను ఉపయోగించడం ద్వారా ప్రస్తుతం చేస్తున్న శ్రమను పది శాతానికి తగ్గించడం తోపాటు సాగు వ్యయాన్ని 50 శాతానికి తగ్గించే లక్ష్యంతో ప్రయోగాత్మక సాగు తీర ప్రాంతంలో మొదలైంది. వరి సాగు చేయడానికి సగటున రూ.30 వేల వరకు పెట్టుబడుల రూపంలో రైతులు వెచ్చిస్తున్నారు. నాటు నుంచి కోత వరకు ఎకరాకు సగటున రూ.30 వేలు ఖర్చవుతుంది. ఖర్చును తగ్గించి అధిక లాభం ఆశిస్తూ విత్తు నుంచి కోత వరకు పూర్తిగా యంత్రాల ద్వారా సాగు ఇక్కడ మొదలెట్టారు. దీనితో పాటుగా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేయడం వల్ల రైతుకు లాభం వస్తుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రైతు భరోసా కేంద్రాలు ప్రారంభించినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేసే పరిస్థితుల్లో కనబడటం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. యంత్రాల ద్వారా వ్యవసాయం చేయడం వల్ల ఎకరానికి 10 వేల నుంచి 15వేల వరకు ఖర్చు తగ్గిందని రైతులు చెపుతున్నారు. ఇతర పంటలు వేసుకోవడానికి సమయం దొరికిందటున్నారు.

అమ్మలాంటి ఆదరణ
ఇంటిని మరిపిస్తున్న అమ్మ భోజన హోటల్

ప్రజాశక్తి-పర్చూరు

'సొంత లాభం కొంతమానుకు పొరుగు వారికి తోడుపడవోయ్' అన్న విధంగా పర్చూరుకు చెందిన ఒగ్గిశెట్టి నరశింహం ఇంకొల్లు రోడ్డులో అమ్మ భోజన హోటల్‌ను ఏర్పాటు చేశారు. ఎం.కాం, ఎల్.ఎల్.బి చదువుకున్న నరశింహం తన వంతు సమాజానికి ఎంతో కొంత మేలు చేయాలనే ఆలోచనతో ఈ భోజన హోటల్‌ను ఏర్పాటు చేసి షడ్రుచులతో కమ్మని భోజనాన్ని కేవలం రూ.60కే అందిస్తున్నారు. చట్నీ, పప్పు, కూర, సాంబారు, రసం, పులిహోర, నెయ్యి, అప్పడం, పెరుగుతో కమ్మని భోజనం అందిస్తున్నారు. ఈ భోజన హోటల్ బస్టాండ్ దగ్గరలో ఉండటంతో పాటు ప్రధాన రహదారి పక్కన ఉండటంతో దూర ప్రాంతాల వారు కూడా భోజనం చేసేందుకు ఈ

పర్చూరులోని అమ్మ భోజన హోటల్

హోటల్‌కు వస్తున్నారు. రూ.60 కడుపు నిండా మంచి భోజనం వడ్డించి కడుపు నింపుతున్నారని ప్రజలు కొనియాడుతున్నారు. చిరు వ్యాపారులు, కళాశాల విద్యార్థులు, కార్మికులు ఇంట్లోనే అన్నం వండుకొని కూరలు మాత్రం అమ్మ హోటల్ నుంచి కొనుగోలు చేసుకొని వెళుతున్నారు. కూరలు వండుకునే పని లేకుండా అందుబాటులో ఉండే ధరలకే ఈ హోటల్ వద్ద విక్రయిస్తున్నారు. ఈ హోటల్‌కు వచ్చే వారంతా తృప్తిగా భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేస్తుంటారు. రోజుకు 250 నుంచి 300 మంది వరకు హోటల్‌లో భోజనం చేస్తారని యజమాని నరశింహం వివరించారు. తమ వద్ద 12 మంది సిబ్బంది పని చేస్తుంటారని, తన మీద నమ్మకంతో పని చేస్తూ వినియోగదారులను సంతృప్తి పరుస్తున్నారని నరశింహం ప్రజాశక్తికి వివరించారు. ఇదే స్ఫూర్తితో పని చేసి నాణ్యమైన భోజనం అందరికీ అందుబాటులో ఉంచుతున్న నరశింహం అభినందనీయులే కదా!

సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో గహాల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేసి సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిధి లోని ఇడుపూరు గ్రామ సమీపంలోని ఇడుపూర్ లేఅవుట్-1, 3లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ఇదుపూర్ లే అవుట్-1నందు 15 రోజుల లోపల నీటి, పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. అలాగే అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఇంటి పట్టా అందుకున్న ప్రతి లబ్ధిదారుడు ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా ప్రోత్సహిం చాలని ఏదైనా సమస్య ఉంటే వెంటనే తన దష్టికి తీసుకుని వస్తే తప్పక పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్, మున్సిపల్ కమిషనర్ గిరీష్ కుమార్, హౌసింగ్ డిఈ పవన్ కుమార్, ఏఈ చందు, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ తోట చందన పాల్గొన్నారు.

హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఎంపిడిఒ వచ్చే వరకూ సంతకాలు చేయను

ఎంపిపి పటాపంజుల కోటేశ్వరమ్మ

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరుకు రెగ్యులర్‌గా ఎంపిడిఒ వచ్చే వరకూ తాను ఎటువంటి సంతకాలు చేసేది లేదని ఎంపిపి పటాపంజుల కోటేశ్వ రమ్మ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో ఆమె విలేకరు ల సమావేశం నిర్వహించారు. ఈసం దర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత టంగుటూరు ఎంపిడిఒ పి. అజిత కనీస ప్రొటోకాల్ పాటించడం లేదని ఆరోపించారు. తనకు ఎటువంటి సమాచారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని, రెగ్యులర్ ఎంపిడిఒను నియమించే వరకూ తాను ఎటువంటి సంతకాలు చేయనని ఆమె పేర్కొన్నారు. గత సోమవారం మండలంలో నలుగురు వాలంటీర్ల పోస్టుల నియామకం సందర్భం లోనూ ఎంపిడిఒ టంగుటూరు నుండి జూనియర్ అసిస్టెంట్‌ను ఒంగోలుకు పిలిపించుకొని ఏకపక్షంగా వాలంటీర్‌ల ఎంపిక చేసినట్లు ఆరోపిం చారు. తాను కేవలం ఒక బీసీ మహిళననే ఉద్దేశంతోనే తన మాటలు ఏమాత్రం లెక్క చేయకుండా ఎంపిడిఒ తన ఇష్టా రాజ్యంగా మండలంలో పనులు నిర్వహిస్తున్నారని ఎంపిపి విమర్శించారు.

కోటేశ్వరమ్మ, ఎంపిపి

నిబంధనల ప్రకారమే చేస్తున్నా..

తాను టంగుటూరు ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పనులు చేస్తున్నట్లు పి అజిత పేర్కొన్నారు.

ప్రజల కోసమే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-తర్లుపాడు

ప్రజల కోసమే సంక్షేమ పథకాలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారని ఎమ్మెల్యే కుందురు నాగా ర్జునరెడ్డి పేర్కొన్నారు. మండలం లోని సీతానాగులవరం సచివా లయం పరిధిలోని గోరుగుంతల పాడు గ్రామం లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి వీధివీధికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుఊ సంక్షేమ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే తన దృష్టికి తెచ్చినట్లయితే వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మీ, రామసుబ్బారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిడిఒ ఎస్.నరసింహులు. వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వింటున్న ఎమ్మెల్యే కందుల

బాల్య వివాహాలు నిరోధించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-పెద్దారవీడు

బాల్య వివాహాలు నిరోధించడానికి అందరూ కలిసి పనిచేయాలని, ఆశా, అంగన్‌వాడి కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు అందరూ భాగస్వాములు కావాలని ఎంపిడిఒ రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశం హాలులో ఐసిడిఎస్ మార్కాపురం ప్రాజెక్ట్ సిడిపిఒ అరుణ ఆధ్వర్యంలో మనవాడి కార్యకర్తలకు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సచివాలయ సిబ్బందికి జరిగిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎంపిడిఒ రాజ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఇఒ శ్రీనివాసులు, లాయర్ ఝాన్సీ, అనిల్ కుమార్, సూపర్‌వైజర్లు పి.లలిత, సలోమి, లక్ష్మీదేవి, సర్పంచులు గుడ్డెపోగు రమేష్, బెజవాడ ఆదాం, ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, బలుస్సుపాటి లుదియా, నాగరాజు,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

- ఆర్‌డిఒ కిలారి సందీప్‌కుమార్

ప్రజాశక్తి-పామూరు

మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించా లని ఆర్‌డిఒ కిలారి సందీప్ కుమార్ అన్నా రు. మంగళవారం తహశీల్దారు కార్యాల యం ఆవరణలో ఆయన మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ సందీప్ కుమార్ మాట్లాడుతూ జగనన్న పచ్చతోరణంలో భాగంగా ఆకుపచ్చని ఆంధ్రావని మన లక్ష్యమని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వలన భావితరాలకు భవిష్యత్‌ను అందిస్తుందన్నారు. చెట్లు నరకడం వలన మనం అంధకారానికి వెళ్లతామని గుర్తు చేశారు. దట్టమైన అడవులు సైతం స్మగ్లర్లు నరికి అమ్మడం ద్వారా అడవులు అంతమవుతున్నాయన్నారు. ఈ ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అడవులను నరకకుండా రక్షించాల్సిన అవసరమెంతో ఉందన్నారు. పర్యావరణలో మార్పులు కారణంగా నేడు అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. చెట్లు పెంచడం వలన ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండగలరని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజరు దేవాకృపావరం, విఆర్‌ఒ షేక్ రఫీ, షేక్ ఖాజారఫీ, పురుషోత్తమరెడ్డి, సిబ్బంది, వార్డుమెంబరు నాయబ్‌రసూల్ పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఆర్‌డిఒ

ప్రతి సమస్యనూ పరిష్కరిస్తాం

వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రజల ప్రతిసమస్యనూ పరిష్కరిం చడానికే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గడప గడపకూ మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహి స్తునారని వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. మం గళవారం శింగరాయకొండ గ్రామపం చాయతీలోని సచివాలయం 3పరిధిలో గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్ర మాన్ని ఆయన నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ప్రతిసమస్యను పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. వైసిపి పట్టణ అధ్యక్షుడు ఎస్‌కె పటేల్ నివాసంలో ముస్లీం నాయకులు వరికూటిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి, సామంతులు రవికుమార్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్ డి సర్దార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్‌కే.లియాకత్, వైసిపి నాయకులు ఎస్‌కె సలీంబాషా, ఎస్‌కె సలీం, పటాన్ సుల్తాన్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ యనమల మాధవి పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న వరికూటి

అక్రమాలను అరికట్టాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ కింద ముంపు గ్రామాలైన గొట్టి పడియ, అక్కచెరువు గ్రామాలకు చెం దిన నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పున రావాస కాలనీలో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు చోటు చేసుకు న్నాయని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పందించి బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ నిర్వాసితుల సంఘం కన్వీనర్ గాలి వెంకటరా మిరెడ్డి ఆధ్వర్యంలో ముంపు గ్రామా లైన గొట్టిపాడియ, అక్కచెరువు తండా గ్రామాలకు చెందిన నిర్వాసితులు మంగళవారం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ఒక కార్యక్రమంకు హాజరైన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను మార్యదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ పునరావాస కాలనీలలో రోడ్లు డ్రైనేజీ భవనాల నిర్మాణం చేపట్టే గుత్తేదారు డు పెద్ద ఎత్తున అవినీతికి పాల్ప డినట్లు ఆధారాలతో సహా చూపించినా అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రంను అందజేస్తున్న దృశ్యం

నేడు మంత్రి సురేష్ ఒంగోలు రాక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రాష్ట్ర పురపాలక పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఈనెల 30వ తేదీ విజయవాడ నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు ఒంగోలు చేరుకుంటారని మంత్రి సురేష్ పిఆర్‌ఓ బంకా శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్‌లో జగనన్న విద్యాదీవెన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. తిరిగి సాయంత్రం 3 గంటలకు ఒంగోలు నుంచి బయలుదేరి 5 గంటలకు విజయవాడ చేరుకుంటారని ఆయన తెలిపారు.

ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-కొండపి

స్థానిక పాత సాయిబాబా స్కూల్ భవనం నందు ఒంగోలు కిమ్స్ ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 100 మంది రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ శిబిరము నందు ఎముకల కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీనాథ్, రుమటాలజి వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్, గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, డెర్మటాలజి వైద్య నిపుణులు డాక్టర్ మధులిక , సాధారణ వైద్య నిపుణులు డాక్టర్ రామాం జనేయులు, కంటి వైద్య నిపుణులు డాక్టర్ నాగాంజనేయులు పాల్గొని రోగులను పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరి ఆరోగ్యం వారి అలవాట్లలోనే ఉంటుందన్నారు. గ్రామాలలో ఉండే వారికి ఎక్కువగా షుగర్, బిపి , థైరాయిడ్ వంటి వ్యాదుల ఎక్కువగా ఉన్నాయని వాటికి సక్రమంగా మందులు వాడితే క్రమంగా తగ్గిపోయే అవకాశం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రత్నకుమార్ పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సిఎస్.పురం

డిసెంబర్ 8,9,10 తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగనున్న వ్యవసా య కార్మిక సంఘం రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వెంక టేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల ప్రారంభ సందర్భంగా డిసెంబర్ 8వ తేదీన భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బందాకరత్ వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు విజయ రాఘవన్, బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొ ంటారని తెలిపారు. ప్రజలు విరి విగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూలీలు, పి.నర్సింలు, అల్లూరయ్య, రమణమ్మ, అంజమ్మ, రమణయ్య, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు కార్యదర్శి రాము

హక్కులను కాలరాస్తున్నారు

సిఐటియు కార్యదర్శి టంగుటూరి రాము

ప్రజాశక్తి-టంగుటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి టంగుటూరి రాము విమర్శించారు. మంగళవారం టంగుటూరులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నిటినీ ఈ ప్రభుత్వాలు కారు చౌకగా కార్పొరేట్లకు దోచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని రంగాలలోని కార్మికులు ఐక్యంగా తిప్పికొట్టాలని రాము పిలుపునిచ్చారు. సిఐటియు మండల నూతన కమిటీ ఎంపిక. సిఐటియు టంగుటూరు మండల నూతన కమిటీని మంగళవారం ఎంపిక చేశారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా పి శ్రీను, ఎండ్లూరి సురేష్ లతోపాటు 11 మంది కమిటీ సభ్యులను సిఐటియు నాయకులు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 17వ తేదీన చీమకుర్తిలో జరగనున్న సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రాము ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సచివాలయాల పరిశీలన

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని మ్రరికుంటపల్లి, వాకంవారిపల్లి, పాతముద్దపాడు, కమ్మవారిపల్లి పాఠశాలలను ఎంఇఒ జె.ప్రసాదరావు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరియ సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనం, శానిటరీ వర్కర్ పని తీరును, వారు పాటించే నియమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.

గిరిజన గూడెంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల బిళ్ళగొందిపెంట గిరిజన గూడెంలో మంగళవారం వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ కోటా నాయక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గర్భిణీలు, చిన్నారులకు అవసరమైన టీకాలు వేశారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ ఇంజక్షన్లు వేసి ప్రొటిన్ పౌడర్లు పంపిణీ చేశారు. సాధారణ జలుబు, జ్వరాల వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రమణ, ఆవులయ్య, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, ఆశా వర్కర్లు, కమ్యూనిటి హెల్త్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

లబ్దిదారులతో మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

పక్కాగృహం యూనిట్ కాస్ట్ రూ. 7 లక్షలకు పెంచాలి

ప్రజాశక్తి-కనిగిరి

రాష్ట్ర ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో నిర్మిస్తున్న పక్కా గృహాల కాస్ట్‌ను రూ 7లక్షలకు పెంచాలని ఏపీ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.కనిగిరి పట్టణంలోని మోడల్ స్కూల్ సమీపంలోని జగనన్న కాలనీలో గృహనిర్మాణాలను ఆయన సందర్శించి లబ్దిదారుల అవస్థలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి నిర్మాణ ఖర్చు ప్రభుత్వం ఇచ్చే యూనిట్ కాస్ట్‌కు పొంతనలేదన్నారు. నిర్మాణం కోసం,త్రాగుటకొరకు నీరులేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఒక్క ట్యాంకర్ నీటికోసం రూ వెయ్యిరూపాయలు వెచ్చించాల్సి రావటంతో లబ్దిదారులు ఇబ్బందిపడుతున్నారన్నారు.రోడ్డువంటి మౌళిక సౌకర్యం లేకపోవటంతో మరింత ఇబ్బంది పడుతున్నారన్నారు. ఏ అవసరం వచ్చిన కనిగిరికి పరిగెత్తాల్సి వస్తుందని లబ్దిదారులు వాపోతున్నారన్నారు. గ్రామణీ ప్రాంతాల్లో పట్టాలు పంపిణీచేసి 3 సంవత్సరాలు అయినా ఇంతవరకు పక్కాగృహాలు మంజూరు చేయలేదన్నారు. మంజూరైన పక్కాగృహాలకు బిల్లులు సకాలంలో రాకపోతే ఇబ్బందులు తప్పవని గతంలో ఎన్నికల సమయంలో బిల్లులు రాక ఇబ్బందిపడటం జరిగిందని అటువంటి పరిస్థితులు పునరావతం కాకుండా చూడాలని ఆయన కోరారు.

బధిరులకు నోటుపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-చీమకుర్తి

గౌతమి విద్యాసంస్థల అధినేత కనుమర్లగుండారెడ్డి పుట్టినరోజు సంధర్భంగా స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాల విద్యార్దులకు నోటుపుస్తకాలు, పెన్నులు, స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా విద్యార్థులు గుండారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఇ కార్యక్రమంలో గౌతమి కళాశాల ప్రిన్సిపాల్ డి రాజశేఖరరెడ్డి,జి తిమోతి,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులకు పక్కాఇళ్లు నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న కాలనీలలో మార్కాపురం మండలంలోని అర్హులైన ప్రతి పేదవానికి రూ.5లక్షలు మంజూరు చేసి పక్కా గహాలు కట్టించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నందు మార్కాపురం మండల కమిటీ సమావేశం మండల నాయకులు తురక ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య మాట్లాడుతూ ఇల్లు లేని ప్రతి పేదవానికి ఇల్లు కట్టించాలని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఖాళీగా ఉన్న భూములను పేదలకు పంచాలని , ఉపాధి హామీ పని కింద గతంలో పనిచేసిన కూలీలకు ఇంతవరకు కూలీలు ఇవ్వలేదని వెంటనే వారి ఖాతాల్లో బకాయిలు జమ చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి రేపానికి తిరుపతయ్య, పిట్ల లక్ష్మయ్య, ఓర్సు అడివయ్య, ఎం శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య

లింగ వివక్షను రూపుమాపుదాం

ప్రజాశక్తి- హనుమంతునిపాడు

లింగ వివక్షను రూపుమాపాలని ఎపిఎం జె నారాయణరావు పిలుపునిచ్చారు. మహిళలపై హింస నిర్మూలన దినం పురస్కరించుకొని 'లింగ వివక్షకు ఇక ముగింపు' మాసోత్సవాల సందర్భంగా మంగళవారం హనుమంతునిపాడు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయ ఆవరణంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎండిఒ జీవి కష్ణారావు, మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు మాట్లాడుతూ భయం, వివక్ష, హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి నిర్మాణాత్మక అడ్డంకులను పరిష్కరించడం ద్వారా మహిళలు, లింగ వైవిధ్య వ్యక్తుల హక్కులను, సంస్థలను ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మాసోత్సవాలు డిసెంబరు 23 వరకు కొనసాగుతాయని ఆయన వివరించారు. లింగ వివక్ష అనే ఆలోచన ఉండరాదని ఆడ, మగ అందరూ సమానమనే భావన తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి మాట్లాడుతూ లింగ వివక్షను ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని, మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, ఇతర దురాచారాలను రూపు మాపాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, సర్పంచి కత్తి రాజారావు, వెలుగు సీసీలు అశోక్, జిలాని, గ్రామా మహిళా సమైక్య సంఘాలు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండలం ఏరువారిపల్లి గ్రామంలో నివాసముంటున్న జి రమేష్ తన రెండు కాళ్లు పోగొట్టుకొని ఆర్ధికంగా ఇబ్బంది పడుతుండగా రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి మంగళవారం పరామర్శించి కుటుంబ ఖర్చుల నిమిత్తం రూ 15వేల ఆర్ధిక సహాయం అందజేశారు. ఈసం దర్భంగా రమేష్ కుటుంబ సభ్యులు రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరవు సత్యనారాయణరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచి డి వెంకటయ్య, ఎంపీటీసీ రమణారెడ్డి, వైసీపీ నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలే గోపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

ధృవీకరణ పత్రాలు తప్పనిసరి

పజాశక్తి-యర్రగొండపాలెం

వాహనదారులు వారి వెంట వాహన ధృవీకరణపత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలని ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని త్రిపురాంతకం రోడ్డులో వాహనాలు ఆపి తనిఖీలు నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్, కాగితాలు లేనివారికి ఈ చలానా విధించారు. తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని రకాల కాగితాలు, లైసెన్స్ ఉండాలని సూచించారు. హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాల బారి నుండి తప్పించుకోవచ్చని వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

పిల్లలకు మంచి ఆహారాన్ని అందించాలి

ప్రజాశక్తి-కొండపి

అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు మంచి ఆహారాన్ని అందించాల్సిన బాద్యత అంగన్‌వాడీ కార్యకర్తలపై ఉందని మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ అన్నారు. మంగళవారం కొండపిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని , విలేజి హెల్తె క్లీనిక్‌ను, కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మద్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థులకు అందించే భోజనం చాలా బాగుందని ప్రధానో పాధ్యాయురాలు పద్మావతిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

గెలుపొందిన పతకాలు చూపుతున్న విద్యార్థులు

సత్తా చాటిన 'రాక్‌వెల్ స్కూల్' విద్యార్థులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఓపెన్ స్టేట్ లెవెల్ తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు కర్నూలు జిల్లా నంద్యాలలోని ఆర్‌కె పిజి కళాశాలలో ఈ నెల 25 నుండి 27 వరకు జరిగాయి . ఈ పోటీల్లో 13 జిల్లాల నుండి 700 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రకాశం జిల్లా నుంచి మార్కాపురంలోని రాక్‌వెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు 24 మంది ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీల్లో రాక్‌వెల్ స్కూల్ విద్యార్థులు ఖుషి చర్విత, సాధ్వీక, గోదా వర్ణిక, ఫజల్‌లు 4 గోల్డ్ మెడల్స్ సాధించగా ప్రదీక్షిత, థెరిసా భాను, సంతోషి, కీర్తిక, హిమ వర్షిణి, జహీర్, అవనీష్‌లు 7 సిల్వర్ మెడల్స్ సాధించారు. జ్ఞాపిక, రామ్ భరత్, సోహిత్, ఆఫ్‌నాన్‌లు 4 బ్రాంజ్ మెడల్స్ సాధించారు. నంద్యాల డిఎస్‌పి చంద్రశేఖర్ చేతుల మీదుగా మెడల్స్ అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను రాక్‌వెల్ స్కూల్ చైర్మన్ వెన్నా పోలిరెడ్డి, డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి, ప్రిన్సిపల్ కిరణ్మయి తదితరులు ఆ పాఠశాలలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు.

వరి పంట పరిశీలన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం ఊళ్ళ పాలెం బింగినపల్లి గ్రామాల్లో ఉన్న వరి పొలాలను మంగళవారం వ్యవసాయ శాఖ అధికారులు సందర్శించారు. ఏరువాక శాస్త్రవేత్త జి రమేష్ వరి పొలాల సందర్శించి రైతులతో మాట్లాడారు. వరి పొలంలో తెల్ల తెగులు సోకినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కార్యక్రమంలో శింగరాయకొండ వ్యవసాయ శాఖ ఎడిఎ ఈతముక్కల నిర్మల కుమారి, మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వి శేషారెడ్డి, విఏలు శ్రీలక్ష్మి ,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి విలేకరి సుబ్బారెడ్డికి మాతృవియోగం

ప్రజాశక్తి-అర్ధవీడు

అర్ధవీడు మండల ప్రజాశక్తి విలేకరిగా విధులు నిర్వహిస్తున్న జి.వెంకట సుబ్బారెడ్డి మాతమూర్తి జి.రామసుబ్బమ్మ(83) మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో మతిచెందారు. ఆమె అకాల మరణానికి రైతుసంఘం ప్రకాశం జిల్లా నాయకులు గాలి వెంకటరామిరెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు. బుధవారం 11 గంటల సమయంలో దహన సంస్కా రాలు జరుగుతాయని కుటుంబసభ్యులు తెలియజేశారు.

రామసుబ్బమ్మ (ఫైల్)

వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సిఎస్.పురం

డిసెంబర్ 8,9,10 తేదీలలో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో జరుగనున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల ప్రారంభ సందర్భంగా డిసెంబర్ 8వ తేదీన భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బందాకరత్ వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు విజయ రాఘవన్, బి.వెంకట్, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వర్లు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ సభలో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కూలీలు, పి.నర్సింలు, అల్లూరయ్య, రమణమ్మ, అంజమ్మ, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలెక్షన్ సెంటర్ల ఏర్పాటుపై 75శాతం ప్రభుత్వ రాయితీ

ప్రజాశక్తి - గిద్దలూరు

కలెక్షన్ సెంటర్ల ఏర్పాటుపై 75శాతం ప్రభుత్వం రాయితీ అందిస్తుందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్ అన్నారు. మంగళవారం గిద్దలూరు, బేస్తవారిపేట మండలాలలోని కలెక్షన్ సెంటర్లను ఆయన పరిశీలించారు. రైతు సంఘాలు కలెక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం 75 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. కలెక్షన్ సెంటర్ ఏర్పాటుకు రూ. 15 లక్షలు ఖర్చు అవుతుందని, ఇందులో 75 శాతం సబ్సిడీ వరకు అంటే సుమారుగా రూ. 11 లక్షల 25 వేల రైతు సంఘాలు రాయితీ పొందవచ్చని అన్నారు. అనంతరం పూసలపాడు గ్రామంలోని మిరప తోటలను పరిశీలించారు. పొలం గట్ల పైన ఉన్న కలుపు మొక్కలు తొలగించాలని ఆయన రైతులకు పలు సూచనలిచ్చారు. కలుపు మొక్కలు వివిధ రకాల పురుగులకు ఆవాసాలని వాటిని తొలగించాలని, అలాగే మిరప పంటలో బిందు సేద్యం వలన తామర పురుగులను కొంత మేర నివారించవచ్చన్నారు. ఆయన వెంట ఉద్యాన శాఖాధికారి డి. శ్వేత,వీహెచ్‌ఏ ఫాతిమా, వీఏఏ జాస్మిన్ మరియు రైతులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌రెడ్డిపై కేసు నమోదుచేయాలి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సోదరుడు చంద్రశేఖర్‌రెడ్డి టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు కుటుంబ సభ్యులపై అసభ్యపదజాలంతో ధూషించినందుకు ఆయనపై కేసు నమోదుచేయాలని టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి మువ్వా రంగసాయి యాదవ్ డిమాండ్ చేశారు చంద్రబాబు, లోకేష్‌లను టార్గెట్ చేస్తే తోపుదుర్తి కుటుంబం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. చంద్రశేఖర్‌రెడ్డిపై చర్యలు చేపట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా యువత ఆందోళన చేపట్టటం జరగుతుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, అద్దంకి, సంతమాగులూరు

జిల్లా పరిధిలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగడానికి అవకాశం వున్న ప్రదేశాల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు మరియు జిగ్‌జాగ్‌లో రేడియం స్టిక్కర్స్ అతికించిన ఇసుకతో నింపిన డ్రమ్స్ ను ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. అలానే నామ్ రహదారిలో కలిసే అప్రోచ్ రోడ్లపై తప్పనిసరిగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. మంగళవారం బాపట్ల జిల్లాలోని నామ్ రహదారి (ఎన్‌హెచ్-36)పై మేదరమెట్ల, అద్దంకి, బల్లికురవ మరియు సంతమాగులూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించి రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి అధికారులకు ఎస్‌పి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లా ఏర్పడినప్పటి నుంచి రహదారి భద్రతకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. జిల్లాలో నుంచి ప్రయాణిస్తున్న జాతీయ, రాష్ట్ర రహదారుల మీద రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే పలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని రోడ్డు ప్రమాదాల వలన సంభవించే మరణాలను 25 శాతం

బాపట్ల జిల్లాలోని నామ్ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలను పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

వరకు తగ్గించగలిగామని తెలిపారు. వాహనదారులకు అవగాహన కల్పించడం ద్వారా మంచి ఫలితాలు పొందుతున్నామని పేర్కొన్నారు. నిరంతరం జరుగుతున్న ఈ ప్రక్రియలో భాగంగా బాపట్ల జిల్లాలోని మేదరమెట్ల నుంచి సంతమాగులూరు వరకు ఉన్న నామ్ ఎక్స్‌ప్రెస్ హైవేను సందర్శించినట్లు తెలిపారు. ఈ నామ్ ఎక్స్‌ప్రెస్ హైవేపై మేదరమెట్ల, అద్దంకి, బల్లికురవ, సంతమాగులూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న బ్లాక్ స్పాట్స్‌ను, ప్రమాదాలు ఎక్కువగా జరగటానికి అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన చర్యల గురించి జిల్లా, స్థానిక పోలీస్ అధికారులతో చర్చించి పలు నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. స్కూల్ జోన్స్, పాదచారులు హైవే దాటు ప్రదేశాల్లో తప్పనిసరిగా జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాలలో తగిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ముఖ్యంగా హైవే పరిధిలో గ్రామాలు సమీపంగా ఉండే ప్రదేశాల్లో బ్లింకింగ్ లైట్లు ఏర్పాటు చేయాలనీ, పెట్రోల్ బంకులు, డాబాల నుంచి బయటకు వచ్చే ప్రదేశంలో వాహనాలు వేగంగా హైవేలోకి రాకుండా జిగ్ జాగ్ పద్ధతిలో కోన్స్ ఏర్పాటు చేయాలనీ, హైవేలోని వాహనాలు యూటర్న్ తీసుకునే ప్రదేశాలలో, క్రాస్ కటింగ్ తీసుకునే ప్రదేశాలలో ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొనకుండా వాహనాల అధిక వేగాలను నివారించడానికి రేడియం స్టిక్కర్లను అతికించిన డ్రమ్ములను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్‌పి ఎ శ్రీనివాసరావు డిఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ శ్రీనివాస్, సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ ఎమ్ మురళీకృష్ణ, అద్దంకి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం రోశయ్య, అద్దంకి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ రాజమోహన్, సంతమాగులూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ శివ రామకృష్ణారెడ్డి, ఎస్‌ఐ రత్నం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అధికారి

జాతీయ సమగ్ర అవగాహన సదస్సు

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండలంలోని పమిడిపాడు గ్రామంలో సిఎఫ్‌ఎల్ వారి ఆధ్వర్యంలో జాతీయ సమగ్ర అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, బ్యాంకు సేవల ను వినియోగించుకుని ఆర్థికంగా ప్రతి ఒక్కరూ ఎదగాలని అన్నారు. ఆర్థికపరంగా బలపడినట్లయితే సమస్యలు లేని జీవితాన్ని గడుపడానికి అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కృష్ణ నాయక్, ఎపిజిబి మేనేజర్ విజయకుమార్ పాల్గొన్నారు.

'ఇదేం ఖర్మ'ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-రేపల్లె

రేపటి (డిసెంబర్ 1) నుంచి జరగబోయే 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమాన్ని రేపల్లె నియోజకవర్గ పరిధిలోని అన్ని పంచాయతీల్లో ప్రజ ల్లోకి తీసుకువెళ్లి విజయవంతం చేయాలని టిడిపి బాపట్ల జిల్లా టీమ్ మేనేజర్ సంజయ్ కోరారు. మంగళవారం రేపల్లె టిడిపి కార్యాలయంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి బాపట్ల జిల్లా టీమ్ మేనేజర్ సంజయ్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం తెలుగుదేశం పార్టీ చేపడుతోందని అన్నారు. నియోజకవర్గ పరిధిలో గల నాలుగు మండలాల్లో ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మాట్లాడుతున్న బాపట్ల జిల్లా టీమ్ మేనేజర్ సంజయ్

ఇటీవల తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం జరిగిందని తెలిపారు. ఆ సమావేశంలో చర్చించిన అంశాలను సమన్వయ కమిటీ సభ్యులకు తెలియజేశారు. సమావేశంలో రేపల్లె నియోజకవర్గం తెలుగుదేశం సమన్వయ కమిటీ సభ్యులు ధర్మ తేజ, జివి నాగేశ్వరరావు, జివి రామారావు, కమతం శివ, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఎన్‌సిసి అధికారి హరీష్‌తో విద్యార్థులు

ఎన్‌సిసి అన్ని కళాశాలల్లో ఉండాలి: ప్రిన్సిపల్

ప్రజాశక్తి-చీరాల

యువతలో క్రమశిక్షణ, నైతిక విలువలు లోపిస్తున్న సమయంలో ప్రతి కళాశాలలో ఎన్‌సిసి ఉండాల్సిన అవసరం ఉందని చీరాల ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి కె రవికుమార్ పేర్కొన్నారు. ఎన్‌సిసి దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ఎన్‌సిసి అధికారి హరీష్ ఆధ్వర్యంలో చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవికుమార్ మాట్లాడుతూ ఎన్‌సిసి విద్యార్థులు దేశానికి వెన్నుముకగా వంటివంటివారన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సిసి ఉండటమే అరుదైన విషయమైతే అందులో తమ విద్యార్థులు అద్భుతంగా రాణించటం హర్షనీయమన్నారు. తమ కళాశాలలో చదువుతో పాటు ఎన్‌సిసిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ ఇటీవల ఎన్‌సిసిలో సాధించిన విజయాలను వివరించారు. తమ విద్యార్థులు వివిధ క్యాంపుల్లో ప్రతిభ చూపటంతో పాటు అనేక బంగారు పతకాలు సాధించారని చెప్పారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి విద్యార్థులు చేపట్టిన డ్రిల్లు తోపాటు వివిధ అంశాలు ఆకట్టుకున్నాయి. ఎన్‌సిసితో పాటు క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామిక, విద్యావేత్త చావ లక్ష్మీనారాయణ, పారిశ్రామిక వేత్తలు అడుసుమిల్లి జగదీష్ బాబు, వి సాంబశివరావు, వాసుదేవరావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ప్రతిభ చూపిన వారికి తమ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

బ్రేకులు ఫెయిలై.. మిర్చి లారీ బోల్తా..

- వ్యవసాయ కూలీ మృతి
- ముగ్గురికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

మిర్చి లారీ బోల్తా పడిన ఘటనలో ఒక వ్యవసాయ కూలీ మతిచెందాడు. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని గొట్టిపడియ గ్రామ సమీపంలో ఉన్న నడికొండ వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు, మార్టూరు గ్రామీణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతగుంట్ల గ్రామానికి చెందిన పిన్నెబోయిన కొండ గురువయ్య(26), పిన్నిక గాలయ్య, తెల్లమేకల చెన్నయ్య, జూగుండ్ల వెంకటయ్య, నలుగురు వ్యవసాయ కూలీలు కలిసి గొట్టిపాడియ గ్రామంలో పచ్చి మిర్చిని లోడ్ చేసుకొని వస్తుండగా నడికొండ వద్ద లారీ బ్రేక్ ఫెయిలైంది. దీంతో ఒక్కసారిగా గందరగోళానికి గురైన డ్రైవర్ తన వాహనాన్ని కొండమెట్టుకు ఢీకొన్నాడు. దీంతో మిర్చి బస్తాలపై కూర్చొని ఉన్న నలుగురు వ్యవసాయ కూలీలు ఒక్కసారిగా కిందపడ్డారు. ప్రమాదంలో డ్రైవర్‌తో పాటు ముగ్గురు

క్షతగాత్రులను పరామర్శిస్తున్న జంకె వెంకటరెడ్డి

వ్యక్తులు చిన్నపాటి గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. పిన్నెబోయిన కొండ గురువయ్యకు మాత్రం కానరాని బలమైన గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను మార్టూరు జిల్లా వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో చికిత్స అందిస్తున్న క్రమంలో పిన్నెబోయిన కొండ గురువయ్య పరిస్థితి విషమించడంతో మతిచెందాడు. ఘటన గురించి సమాచారం అందుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

గురువయ్య మృతదేహం

సోదరులు కృష్ణమోహన్‌రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి జిల్లా వైద్యశాలకు చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. మతుని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి తెలిపారు. మతుడు పిన్నిపోయిన కొండ గురువయ్యకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్టూరు గ్రామీణ ఎస్సై ఆర్.సుమన్ కేసు నమోదు చేశారు.

అద్దంకికి చెందిన రేషన్ బియ్యం స్వాధీనం

క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పేదలకు చేరాల్సిన రేషన్‌బియ్యాన్ని దారి మళ్లించడంలో ఆరితేరిన అక్రమార్కులు అద్దంకిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ నుంచి చౌకదుకాణాలకు చేరవలసిన 284 క్వింటాళ్ల రేషన్ బియ్యంను అక్రమంగా దారి మళ్లించారు. గుంటూరు రీజనల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్.పి. ఎస్.వి. మాధవ్‌రెడ్డికి బాపట్ల జిల్లా, అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ ఇంచార్జ్ కొందరు వ్యక్తుల సహాయంతో చౌక ధరల దుకాణాలకు చేర్చకుండా నల్లబజారుకు తరలిస్తున్నట్లు సమాచారం వచ్చింది. ఈ నెల 27న విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు, అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ రికార్డులను తనిఖీ చేశారు. దీని ప్రకారం 3 లారీలలో 2

రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు

ట్రిప్పుల చొప్పున 18 చౌక ధరల దుకాణాలకు రేషను బియ్యంను చేరవేసినట్లుగా చూపించారు. అద్దంకిలోని 5 చౌక ధరల దుకాణాలను రెండు రోజుల పాటు తనిఖీ చెయ్యగా సదరు 5 చౌక ధరల దుకాణాలలో షాప్ నంబర్ 51లో మాత్రమే రేషను బియ్యం స్టాక్ ఉన్నాయి. మిగిలిన 4 రేషను షాపులలో దించవలసిన 284 క్వింటాళ్ళ రేషను బియ్యాన్ని దించకుండా అక్రమంగా తరలించినట్లు గుర్తించారు. సంబంధిత డీలర్లను విచారించగా వారు తమ రేషను షాపులకు సదరు ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ నుండి స్టాక్ రాలేదని ట్రక్ షీట్ ల లో తమ పేర్లతో చేసి ఉన్న సంతకాలు తాము చేసినవి కావని వాంగ్మూలం ఇచ్చారు. ఈ మేరకు సబ్సిడీ బియ్యంను నల్లబజారుకు తరలించిన అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ ఇంచార్జ్, ఫేస్-2 కాంట్రాక్టర్, ఇద్దరు లారీల డ్రైవర్లు, ఆరుగురు హమాలీలు, డేటా ఎంట్రీ ఆపరేటరు లపై క్రిమినల్ కేసులను నమోదు చెయ్యవలసిందిగా విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు అద్దంకి పౌర సరఫరాల డిప్యూటీ తహసిల్దార్‌ని ఆదేశించారు. అద్దంకి ఎమ్‌ఎల్‌యస్ పాయింట్ ఇంచార్జ్, సిబ్బందిపై శాఖా పరమైన చర్యలకు కూడా సిఫారసు చెయ్యాలని విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు కోరారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీహరిరావు, తహసిల్దార్ కె నాగమల్లేశ్వరరావు, ఎస్.ఐ. శ్రీరామచంద్రయ్య, సిబ్బందితో పాటు పౌర సరఫరాల డిప్యూటీ తహసిల్దార్లు రవీంద్ర, శరత్ పాల్గొన్నారు.

నిర్ణీత గడువు లోపు

రీసర్వే పూర్తి చేయాలి

జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్

మాట్లాడుతున్న జేసీ ఎం.అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్
రీ సర్వే కార్యక్రమాన్ని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయాలని సంయుక్త కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ అధికారులను ఆదేశించారు. స్థానిక జెసి ఛాంబర్‌లో మంగళవారం రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ భూ హక్కు పత్రాలలో వచ్చిన తప్పులను గుర్తించి వెంటనే పత్రాల పంపిణీని ప్రభుత్వ నిబంధనలకు లోబడి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందిస్తున్న సేవలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఎంసియు, బిఎంసియు,ఎంపిఎఫ్‌సి వంటి నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని, డిజిటల్ లైబ్రరీలకు స్థలాల గుర్తింపును త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్పందనలో వచ్చిన అర్జీలను త్వరగా విచారించి వారికి తగిన న్యాయం చేయాలని, అర్జీ పరిష్కరించిన వెంటనే అర్జీదారునికి తెలియపరచాలని సూచించారు. ఇళ్ల స్థలాల పట్టా పరిశీలన త్వరగా పూర్తి చేయాలని, అందరూ కౌలు రైతులందరికీ సిసిఆర్‌సి కార్డులు వచ్చేలా చేయాలన్నారు. కొత్త ఓటరు నమోదు దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. వివిధ పంటల ప్రొక్యూర్‌మెంట్‌లో ఎటువంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బిసిహెచ్ ఓబులేసు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నండూరి ప్రసాదరావుకి ఘన నివాళి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్
స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు నండూరి ప్రసాదరావుకి సిఐటియు జిల్లా నాయకులు ఘన నివాళులర్పించారు. స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో నండూరి ప్రసాదరావు 19వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు, కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, నగర కార్యదర్శి టి.మహేష్, తంబి శ్రీనివాసులు, దాసరి రమేష్, మహ్మద్ బేగ్, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

నండూరి ప్రసాదరావుకి నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు, రేపు ఎంపీ మాగుంట పర్యటన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్
ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈ నెల 30, డిసెంబర్ 1వ తేదీన పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు. ఈ నెల 30న సాయంత్రం ఐదు గంటలకు స్థానిక కార్యక్రమాలకు హాజరవుతారు. డిసెంబర్ 1వ తేదీ ఉదయం 8 గంటలకు రాంనగర్ 2వ లైనులో మాగుంట కార్యాలయంలో సుబ్బరామన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. నగరంలోని పలు సెంటర్లలో సుబ్బరామరెడ్డి చిత్రపటాల వద్ద, విగ్రహాల వద్ద నివాళులర్పిస్తారు. 9.30 గంటలకు ప్రకాశం భవనం వద్ద ఆరోగ్యశాఖ నిర్వహించు ర్యాలీలో పాల్గొంటారు. అనంతరం పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మాగుంట సుబ్బరామరెడ్డి సంస్మరణ సభ, అన్న దాన కార్యక్రమంలో ఎంపీ మాగుంట పాల్గొననున్నారు.

'శిద్దా' ఆధ్వర్యంలో వైభవంగా పడి పూజ

ప్రజాశక్తి-చీమకుర్తి
చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీ పద్మావతి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి మహా పడి పూజా కార్యక్రమం మంగళవారం వైభవంగా జరిగిన పడి పూజ కార్యక్రమంలో సర్వ దీక్షా స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్పస్వామి కీర్తనలు, భజనలు నిర్వహించారు.అనంతరం సర్వ దీక్షా స్వాములకు తీర్థప్రసాదాలు, భిక్ష ఏర్పాటు చేశారు.

పడిపూజలో శిద్దా రాఘవరావు దంపతులు

ఫేస్ యాప్‌లో రిజిస్టర్ కావాలి: డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్
జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సిబ్బంది ఫేస్ రికగ్నేషన్ సిస్టమ్‌లో రిజిస్టర్ కావాలని డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎస్.రాజ్యలక్ష్మి ఆదేశించారు. స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం ఒంగోలు డివిజన్‌లో పనిచేస్తున్న సిహెచ్‌ఒలు, హెచ్ఇఒలు, పిహెచ్ఎన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్‌ఒ మాట్లాడుతూ ఫేస్ రికగ్నేషన్ సిస్టమ్‌లో నమోదు కాని వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫేస్ రికగ్నేషన్ సిస్టమ్ ను సిబ్బంది జీతభత్యాలతో అనుసంధానిస్తున్నట్లు ఆమె తెలియచేసినారు. కార్యక్రమంలో ఉప వైద్య అధికారి డాక్టర్ మాధవీలత, ఆర్.బి.ఎస్.కె జిల్లా కోఆర్డినేటర్, ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ భగీరథ, గణాంకల అధికారి ప్రసాద్, డిపిఎంఒ డాక్టర్ వాణిశ్రీ, డిపిహెచ్‌ఎన్‌ఒ సుగుణమ్మ, డిపిఒ సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

మార్కాపురం కౌన్సిల్‌లో ప్రోటోకాల్ రగడ.!

సర్దిచెప్పడంతో సద్దుమణిగిన వివాదం

ప్రోటోకాల్‌పై మాట్లాడుతున్న అధికార పార్టీ కౌన్సిలర్ సిరాజ్

ప్రజాశక్తి-మార్కాపురం
మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రోటోకాల్ రగడ కొనసాగింది. మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ అధ్యక్షతన స్థానిక శ్రీపొట్టి శ్రీరాములు కౌన్సిల్ హాలులో మంగళవారం జరిగిన కౌన్సిల్ సమావేశం ఈ రగడకు వేదికైంది. ప్రస్తుత కౌన్సిల్‌లో 35 మందిలో 30 కౌన్సిలర్లు అధికార వైసిపికి చెందిన వారే ఎన్నికయ్యారు. వారిలో కొందరికి ఒకరంటే మరొకరికి పడటం లేదనేది ఇటీవల కౌన్సిల్ సమావేశాల్లో జరిగిన వాదోపవాదాలను బట్టి తెలుస్తోంది. పైకి బాగా నే ఉన్నా... లోపల ఆధిపత్య పోరు కొనసాగు తున్నట్లుంది. మున్సిపాలిటీలో ఇద్దరు వైస్ ఛైర్మన్‌లు ఉన్నారు. వారిలో 1వ వైస్ ఛైర్మన్ షేక్ ఇస్మాయిల్ కాగా... 2వ వైస్ ఛైర్మన్‌గా చాతరాజుపల్లి అంజమ్మకు అవకాశం కల్పిం చారు. 2వ వైస్ ఛైర్మన్ అంజమ్మకు బదులుగా ఛైర్మన్ ఛాంబర్‌లోని వైస్ ఛైర్మన్ కోసం వేసిన కుర్చీలో 2వ వైస్ ఛైర్మన్ అంజమ్మ భర్త శ్రీని వాస్ కూర్చోవడం జరుగుతోంది. వైస్ ఛైర్మన్ గా ఎన్నికైన దగ్గర నుంచి అదే పద్ధతిని శ్రీని వాస్ కొనసాగిస్తున్నారు. అధికార, అనధికార కార్యక్రమాల్లోనూ 2వ వైస్ ఛైర్మన్ భర్త శ్రీనివాస్ అదే పద్ధతి కొనసాగిస్తున్నారు. ప్రోటోకాల్ ప్రకారం వైస్ ఛైర్మన్‌గా అంజమ్మ ఆ స్థానంలో ఉండాలి. ఆ స్థానంలో అంజమ్మ భర్త శ్రీనివాస్ కొనసాగడంపై అధికార పార్టీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ మొఘల్ సిరాజ్‌తుల్లాబేగ్ తాజాగా జరిగిన కౌన్సిల్ సమావేశంలో అభ్యంతరం తెలిపారు. వైస్ ఛైర్మన్ సీటులో వైస్ ఛైర్మన్ మాత్రమే కూర్చోవాలని, అంజమ్మ బదులుగా ఆమె భర్త శ్రీనివాస్ కూర్చోవడం ఏమిటని ఛైర్మన్ చిర్లం చెర్లను నిలదీశారు. దీనిపై సమాధానం చెప్పా లని పట్టుబట్టారు. వైస్ ఛైర్మన్ సీటులో శ్రీని వాస్ కూర్చున్న ఫోటోలను సైతం కౌన్సిల్ సమావేశంలో ప్రదర్శించాడు. దీనిపై కొంత గందరగోళం నెలకొంది. ఇంతలో ఆ సీటులో అప్పటివరకు కూర్చుని ఉన్న శ్రీనివాస్ కౌన్సిల్ హాలులోకి ప్రవేశించాడు. ఆరోపించిన కౌన్సి లర్ సిరాజ్‌పై మాటల యుద్ధాన్ని ప్రకటిం చాడు. ఇంతలో మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ శాంతింపజేసే ప్రయత్నాలు చేశారు. కౌన్సిల్ సమావేశం త్వరగా ముగించ కోవాలి.. మరో చోట ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి కార్యక్రమం జరగాల్సి ఉంది... అందులో అందరం పాల్గొనాలి... ఈ గొడవ ఇంతటితో వదిలేయండని కోరాడు. అధికార పార్టీలో మనం అంతా ఒక్కటిగా ఉండాలి... ఏదైనా సమస్య ఉంటే... మన వరకు చర్చించుకోవాలి... ఇలా బహిరంగంగా కౌన్సిల్ సమావేశంలో కాదని వారించడంతో ఆ వాగ్వాదం అంతటితో ముగిసింది.

వ్యర్థం అక్కడ వేస్తే..మున్సిపాలిటీలో పడేస్తా...

తాను కౌన్సిలర్‌గా ఎన్నికైన దగ్గర నుంచీ చెబుతున్నా... జనావాసాల మధ్య శ్రీరెడ్డి మహిళా కళాశాల మూల వద్ద మురుగు కాలువల్లోని వ్యర్థం అంతా పడేస్తున్నారు... దీంతో పందులన్నీ చేరి కంపు చేసి పెడుతున్నాయి... మరోసారి అక్కడ వ్యర్థం వేస్తే... అక్కడి వ్యర్థాన్ని మున్సిపల్ కార్యాలయంలో పడేస్తానని 27వ వార్డు కౌన్సిలర్ కశ్శెట్టి నగేష్‌కుమార్ ఘాటుగా హెచ్చరించారు. సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, కమిషనర్ బిఎస్ గిరికుమార్, డిఇ షేక్ సుభానీ, మేనేజర్ ఎస్.శ్రీనివాసన్, ఆర్ఒ బి.రంగారావు, ఏఇ పి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేసు దర్యాప్తు విషయంలో

అలసత్వం వహిస్తే చర్యలు: ఎస్‌పి

ప్రజాశక్తి-తర్లుపాడు
కేసు దర్యాప్తు విషయంలో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి మల్లికగర్గ్ సిబ్బందిని హెచ్చరించారు. ప్రకాశం జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక తర్లుపాడు పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకుంటూ వాటిని త్వరతగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ నాటు సారాను అరికట్టడం కోసమే బెల్లం అమ్మకాల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్శి డిఎస్పీ నారాయణస్వామిరెడ్డి, పొదిలి సిఐ యు.సుధాకర్, ఎస్ఐ పి.ముక్కంటి, పోలీస్ సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులు, ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, తాడివారిపల్లి సర్పంచ్ జాన్ రత్నం తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంఆర్‌వి చట్ట సవరణ ఆపాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్
రవాణా రంగంలో ఎంఎంఆర్‌వి చట్ట సవరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఎపి ఆటో, ట్రాలీ డ్రైవర్ యూనియన్ ఒంగోలు నగర 4వ మహాసభలు స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం జరిగింది. మహాసభలకు యూనియన్ నగర అధ్యక్షులు డి.రమేష్, అంగారేకుల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్ట సవరణ 44ను 4 కోడ్‌లుగా మార్చి ఉద్యోగ కార్మిక సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థలు అనుకూలంగా చట్టాలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా రవాణా రంగంలో ఎంఎంవి ఆర్ చట్ట సవరణ అమలులోకి తీసుకువచ్చి అందులో పని చేస్తున్న డ్రైవర్లకు ఉరితాడు బిగించే పద్ధతిలో చట్టాలు అమలవుతున్నాయన్నారు. ఈ చట్టం వల్ల దేశవ్యాప్తంగా ట్రాన్స్‌పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికుల సంఖ్య తగ్గుతుందన్నారు. ఈ-చలానా పద్ధతి అమలు చేయడంలో భాగంగా రవాణా రంగంలో ఆటో, ట్రాలీ, రవాణా రంగంలో కార్మికులకు జరిమానాలు వేసి డ్రైవర్‌గా ఉన్న కార్మికుడి జేబుకు చిల్లు పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దోచుకుంటున్నాయన్నారు. ఈ విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆపాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో రవాణా రంగంలో ఉన్న అన్ని తరగతుల కార్మికులు ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహాసభలో యూనియన్ ఒంగోలు నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు కార్యక్రమాలు నివేదిక ప్రవేశపెట్టారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ కార్మికులకు రవాణా చట్టంలో మార్పులు, డీజిల్, పెట్రోల్, నిత్యవసరాలు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర ద్వారా రూ.10 వేలు ఇస్తూ జరిమానాల రూపంలో వేలకు వేలు వారి నుంచి దోచుకుంటోందన్నారు. స్థానికంగా పోలీసులు వేధింపులు, జరిమానాలు పెరిగాయన్నారు. రానున్న రోజుల్లో ఒంగోలు నగరంలో ఉన్న అన్ని ఆటో స్టాండ్‌లో కార్మికులు కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా రంగం జిల్లా నాయకులు గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఆర్థిక సహాయం చేయాలన్నారు. వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే నగరాల్లో ఆటో స్టాండ్ కేటాయించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనంతరం యూనియన్ నగర కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దాసరి రమేష్, నగర కార్యదర్శిగా తంబి శ్రీనివాసులు, కోశాధికారిగా అంగారేకుల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా బి రవి, సహాయ కార్యదర్శిగా ఎ.సింగయ్య కమలాకర్ ఎస్ కొండారెడ్డి, పి.సత్య, 15 మందితో కొత్త కమిటీని ఎన్నుకున్నారు.